తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

బుధవారం
25 ఫిబ్రవరి 2026

పేజీలు : 12




# అర్జీలపై తక్షణ చర్యలు

**రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**



వనపర్తి బ్యూరో ఫిబ్రవరి24 జనంసాక్షి

ప్రజల నుండి వచ్చే అర్జీలు, ఫిర్యాదులకు అధికారులు సరైన సమాధానం ఇవ్వడంతో పాటు పరిష్కారం దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వనపర్తి జిల్లాలోని కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పానగల్ మండలాలకు సంబందించిన రెవెన్యూ, గృహ నిర్మాణం, శాఖలపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షత వహించారు. సమీక్షలో భాగంగా రెవెన్యూ, హౌసింగ్ ఇతర శాఖలకు సంబంధించిన ప్రజా సమస్యలను మంత్రి కలెక్టర్ సమక్షంలో అధికారులతో చర్చించారు.

పాన్గల్ మండలం తెల్ల రాళ్లపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 11 లో ఓ రైతుకు చెందిన భూమి పొరపాటున గతంలో అటవీ భూమి గా నమోదయిందని దరఖాస్తు చేసుకున్నారని, ఆయన సమస్య పరిష్కారం కాకపోవడం పై అధికారులను ప్రశ్నించారు. వెంటనే సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకుని పది రోజుల్లో సమస్య పూర్తయినట్లుగా తనకు తెలియజేయాలని ఆదేశించారు. అదేవిధంగా దావాజ్ పల్లి తండా, కిష్టాపూర్ కు సంబంధించిన పలువురు రైతులు తమ పోడు భూ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై అధికారులను ఆరా తీసిన మంత్రి వెంటనే ఆయా రైతుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుండి వచ్చే అర్జీలు, ఫిర్యాదులకు అధికారులు సరైన సమాధానం ఇవ్వడంతో పాటు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను సహనంతో విని పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, జిల్లా అటవీశాఖాధికారి సత్యనారాయణ, ఇతర అధికారులు, పానగల్ మండల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇంటర్, టెన్త్ పరీక్షలు

**రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి. రామకృష్ణ రావు**



మెదక్, ఫిబ్రవరి 24 (జనం సాక్షి):

ఇంటర్, 10వ, తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రామకృష్ణరావు అన్నారు. మంగళవారం రాష్ట సచివాలయం నుండి ఇంటర్ 10వ. తరగతి పరిక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలు, విద్యాశాఖ అధికారులు, వైద్యశాఖ అధికారులు,ఆర్ టి సి అధికారులు, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కార్యదర్శులు,కమిషనర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు



ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరిక్షలు వుంటాయని, 10వ. తరగతి వార్షిక పరిక్షలు, మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు ఉంటాయని, ప్రతి పరిక్ష కేంద్రంలో తాగునీరు, మెడికల్ పోలీస్, ఆర్టీసీ, ట్రెజరీ, పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. మిగతా14లో

# భూ సమస్యల పరిష్కారంలో లైసెన్స్డ్ సర్వేయర్ల పాత్ర కీలకం

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 24 జనం సాక్షి

రాబోయే రోజుల్లో ప్రజల భూ సమస్యల పరిష్కారంలో లైసెన్స్డ్ సర్వేయర్ల పాత్ర కీలకమని, కాబట్టి నూతన లైసెన్సు సర్వేయర్లు నిష్పాక్షికంగా, పారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం జిల్లా సర్వే శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన నూతన లైసెన్స్డ్ సర్వేయర్లకు లైసెన్స్ ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ తో కలిసి సర్వేయర్ లకు లైసెన్సులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సర్వే వ్యవహారాలలో లైసెన్స్డ్ సర్వేయర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. మిగతా12లో



# భారీగా విదేశీ మద్యం లభ్యం

**నలుగురు నిందితుల అరెస్ట్**

జనం సాక్షిఫిబ్రవరి24 నర్సాపూర్ మెదక్ జిల్లా నర్సాపూర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కాగజ్ మద్దూర్ గ్రామ సమీపంలోని మరిడి బయోమెడికల్ పరిశ్రమలో మంగళవారం ఎలాంటి అనుమతులు లేని భారీగా విదేశీ మద్యం లభ్యం అయినట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్, మెదక్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఏసీ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఫోర్స్ మెంట్ ఏ ఈ ఎస్ శ్రీనివాస్ రావు లు తెలిపారు. నర్సాపూర్ ఎక్సైజ్ శాఖ కార్యాలయం ఎదుట మిగతా12లో

# బాల్య వివాహాలు, బాల్య కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలి



**గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**

గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 24 (జనం సాక్షి)

జిల్లాలో బాల్య వివాహాలు,బాల్య కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశించారు. మంగళ వారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అండ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు లేదా బాల్య వివాహాలు జరిగితే వెంటనే డయల్ 100,1098 ఇతర సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు,అడిషనల్ ఎస్పీ శంకర్, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని సునంద,డీఈఓ విజయ లక్ష్మి,చైల్డ్ వెల్ ఫేర్ చైర్ పర్సన్ సహదేవుడు, జిల్లా అధికారులు, డిసిపిఓ నరసింహులు, ఎన్.జీ.ఓలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు సన్మానం





సంగారెడ్డి టౌన్ ఫిబ్రవరి 24 (జనం సాక్షి) సంగారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం వాసవి మహాసంస్థాన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ కుమార్, వైస్ చైర్మన్ షఫీ అహ్మద్, 21 వార్డు కౌన్సిలర్ తోపాజి వీణ హరీష్ సన్మాన కార్యక్రమం మంగళవారం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. నూతన చైర్మన్ వనిత మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అందరి కృషి వల్లే తాను మున్సిపల్ చైర్మన్ స్థాయి వరకు ఎదిగినట్లు చెప్పారు. ఇలాంటి సహకారం కావాలన్నా అందిస్తారని పేర్కొన్నారు. ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ.. తన కోడలు వీణ కౌన్సిలర్ గా విజయంలో ఆర్యవైశ్యుల సహకారం మర్చిపోలేనని చెప్పారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మ్యాడం రాధా కిషన్, జూలకంటి బుచ్చిలింగం, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్ ప్రధాన కార్యదర్శి నామ శ్రీనివాస్, కోశాధికారి ఆమెటి భాస్కర్, యువజన సంఘం అధ్యక్షుడు తోపాజి హరీష్, వాసవి మహా సంస్థాన్ కోశాధికారి జూలకంటి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రేశం అభివృద్ధికి పూర్తి సహకారం..

**బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి**



రామచంద్రపురం,ఫిబ్రవరి 24(జనం సాక్షి) ఇంద్రేశం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కుసంగుల ప్రమీల పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డిని మంగళవారం ఆయన నివాసం రామచంద్రాపురం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అందించిన సహకారం, మార్గదర్శకత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డిని,భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆదర్శ్ రెడ్డి ని శాలువాతో సన్మానించారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయానికి ఆయన చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ ఇంద్రేశం మున్సిపాలిటీ అభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నాయకులు సమష్టిగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ అంతిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కావలి రాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

పెద్ద శంకరంపేట. ఫిబ్రవరి 24 (జనం సాక్షి) పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గా అవంతిక ప్రధానోపాధ్యాయులుగా శివ సాయి. ఉపాధ్యాయులుగా చరణ్, కృష్ణ ,శివ సాయి, మణిందర్, బాబు, ప్రేమలత, సంధ్య, సుజన్, దీక్షిత, భాను శ్రీ వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, బాధ్యత భావాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి కార్యక్రమాలు ,దోహదపడతాయని తెలిపారు. ఉపాధ్యాయులు సుజిత్ కుమార్, ఉమాప్రసన్నలు పర్యవేక్షించారు.



# జిల్లా పోలీస్ కార్యాలయంలో క్రీడాకారులకు ఘన సత్కారం

మెదక్, ఫిబ్రవరి 24( జనం సాక్షి): సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా గత వారం రోజుల పాటు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో మెదక్ జిల్లా పోలీసు క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి ఆరు రజత పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన క్రీడాకారులను మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. జిల్లాకు పతకాలు తీసుకొచ్చిన క్రీడాకారులందరినీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోటీల్లో రాథోడ్ రమేష్ టెన్నిస్ సింగిల్స్, టెన్నిస్ డబుల్స్ మరియు గ్రూప్ ఈవెంట్‌లలో పాల్గొని మూడు రజత పతకాలు సాధించి ప్రత్యేక గుర్తింపు పొందారు. అలాగే మెదక్ జిల్లాకు చెందిన భవాని, వీణ, సుష్మ కబడ్డీ పోటీల్లో కీలక పాత్ర పోషించి తమ



జట్టును మూడో స్థానానికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, డియస్పి రంగనాథ్, ఆర్‌ఐ లు శైలందర్, రామకృష్ణ, ఆర్‌ఎస్ఐ మహిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.



## అరగంట ముందే పరీక్షలకు హాజరవ్వాలి

**పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎస్సై సుజిత్**

న్యాల్ కల్, ఫిబ్రవరి 24, (జనం సాక్షి) : ఈ నెల 25 నుండి ప్రారంభం కానున్న ఇంటర్ వార్షిక పరీక్షలకు నిర్వాహణాధికారులు ఏర్పాట్లను సిద్ధం చేశారు. 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను మండల కేంద్రమైన న్యాల్ కల్, మండలంలోని హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 25, బుధవారం ఉదయం 9 గంటల నుండి పరీక్షలు ప్రారంభం కానున్నాయని, పరీక్షా కేంద్రాలకు అరగంట ముందే చేరుకోవాలని ఆయా పరీక్షా కేంద్రాల నిర్వహణాధికారులు వెంకన్న, యాదగిరిలు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక ఎస్సై సుజిత్ పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. న్యాల్ కల్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 373, రెండో సంవత్సరం విద్యార్థులు 350. హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 322 గురు విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. తొలి రోజు ఆయా పరీక్ష కేంద్రాలు తెలుగు, హిందీ పరీక్షలు జరగనున్నాయి. న్యాల్ కల్ లోని పరీక్ష కేంద్రానికి న్యాల్ కల్ కళాశాల, కేజీబీవీ కళాశాల, రాయికోడ్ లోని మోడల్, రెసిడెన్షియల్ గురుకులాలకు చెందిన విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. హద్నూర్ పరీక్షా కేంద్రానికి హద్నూర్, వట్ పల్లిలోని మోడల్ స్కూల్, శ్రీవాణి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. ఈ మేరకు న్యాల్ కల్ లో 16, హద్నూర్ పరీక్ష కేంద్రాల్లో 8 గురు ఉపాధ్యాయ సిబ్బందితో అదనంగా మరో పదిగురు అదనపు సిబ్బందిని నియమించినట్లు పరివేక్షకులు తెలిపారు. పరీక్ష నిర్వాహణ కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అవసరం మేరకు తగు ఏర్పాట్లను సమకూర్చినట్లు తెలిపారు. స్థానిక ఎస్సై సుజిత్ పర్యవేక్షణలో పోలీస్ భద్రతను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



## న్యాయవాదుల పరిరక్షణ చట్టం తీసుకురావాలి




నారాయణపేట ఫిబ్రవరి 24(జనం సాక్షి):న్యాయవాదుల వృత్తి నిర్వహణలో తమ బాధ్య తలు నిర్వహిస్తున్న న్యాయ వాదుల పరిరక్షణ చట్టం వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేస్తూ నారాయ ణపేట జిల్లా కోర్టు ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఇప్పటివరకు జరిగిన దాడులలో దాదాపు 51 మంది న్యాయవాదులు బలైన కారణంగా ప్రభుత్వ పరిశీలనలో ఉన్న న్యాయ వాద పరిరక్షణ బిల్లును వెంట నే చట్టంగా మార్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నలుమూలల నుండి జరుగుతున్న న్యాయ వాద పాదయాత్రలకు మద్ద తుగా నారాయణపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ ఆధ్వర్యంలో రెండవ రోజు నిరాహార దీక్ష కొనసాగింది. ఈ దీక్షలో కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘు వీర్ యాదవ్ సహాయ న్యాయవాది బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నందు నామాజీ న్యాయవాది ఏజిపి సతీష్ గౌడ్ సుజేంద్ర శెట్టి నిరాహార దీక్షలో కూర్చున్నారు. న్యాయవాదు లకు పూలమాలనేసి ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి మున్సి పల్ స్టాండింగ్ కౌన్సిల్ శివ రాజ్ కూర్చోబెట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సాలి నారా యణ పి నరసింహులు యాదవ్ ,విజయభాస్కర్ రెడ్డి టి రామచంద్రయ్య అడ్వకేట్ ప్రవీణ్ కుమార్ నామాజీ, రవికుమార్ ,శ్రీకాంత్ చామకూర, వినోద్ కుమార్, అమీరుద్దీన్ ,క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు. న్యాయవాదుల దీక్షలకు బి కే ఎస్,వివిధ సంఘాల సభ్యులు మద్దతు పలికారు.

## రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో కానిస్టేబుల్ రవికుమార్ ప్రతిభ



న్యాల్ కల్, ఫిబ్రవరి 24, (జనం సాక్షి) : జిల్లా, రాష్ట్రస్థాయిలో నిర్వహించిన కుస్తీ పోటీల్లో సత్తాచాటి విజేతగా నిలిచిన రక్షక భటుడుకి మంగళవారం స్థానిక ఎస్సై సుజిత్, పోలీస్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ నెల 19 నుండి 21 వరకు హైదరాబాదులోని సైబరాబాద్ లో జరిగిన నాలుగవ రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడా పోటీల్లో భాగంగా పలు క్రీడా పోటీలు జరిగాయి. సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, హద్నూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రవికుమార్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని విజేత (మూడవ స్థాయి)గా నిలిచారు. విజయం సాధించడం పట్ల కానిస్టేబుల్ రవికుమార్ కు కాంస్య (రాగి, తగరంతో తయారు చేసిన లోహ మిశ్రమం) పథకం, ప్రశంస పత్రాన్ని అందజేశారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటి స్థానిక పోలీస్ స్టేషన్ కు గుర్తింపు తెచ్చిన కానిస్టేబుల్ రవికుమార్ కు ఎస్సై సుజిత్, పలువురు పోలీస్ సిబ్బంది సత్కరించి అభినందించారు.

# రైతు సంఘాలు ఎఫ్‌పిఒ ద్వారా రైతులకు ఆదాయం

పెద్ద శంకరంపేట:ఫిబ్రవరి 24 (జనం సాక్షి)
పెద్ద శంకరంపేట రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) సౌజన్యంతో రైతులకు రైతు సంఘాలు, ఎఫ్‌పిఒ సంఘాలు పై ఏరువక శాస్త్రవేత్త ణతీ నిర్మల, మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. రైతులు సంఘటితమై ఒక విధానపరమైన పంటలు వేసి వారే ఉత్పత్తి చేసి వారే మార్కెట్ చేసుకునే సదుపాయం ఉంటుందని దీనికి నాబార్డు వంటి సంస్థలు ఆర్థిక పరంగా చేయూత నిస్తాయని వివరించారు అలాగే వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ పంటలలో పంటలలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు.

నేలలో సేంద్రియ కర్బనం ప్రాముఖ్యత గురించి మరియు దానిని ఎలా పెంచుకోవాలో వివరించడం జరిగింది.రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలు,



యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గూర్చి, భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగం పై అవగాహన, పంటల మార్పిడి వంటి అంశాల గూర్చి విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాధికారి మాట్లాడుతూ




సమీకృత వ్యవసాయ విధానం వలన రైతులు సంవత్సర కాలం మొత్తం లాభాలు పొందవచ్చని సబ్సిడీలో వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని కావలసినవారు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగం క్రిష్ణ,ఏ ఈ ఓ లు వినీత్ అఖిల్, సుభాష్, లివపామ్ స్టాఫ్ జ్ అరుణ్, ఉద్యాన విస్తరణ అధికారి, రైతులు పాల్గొన్నారు.

## బాధ్యులను వదిలిపెట్టం

**జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్**




నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయం నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర గ్రామంలో శ్రీ మల్లన్న స్వామి దేవాలయ జాతర సందర్భంగా 18-02-2026 న జరిగిన ఘటనలపై నమోదైన కేసులు, శిశు మృతి దర్యాప్తు విషయమై జిల్లా పోలీస్ శాఖ క్రింది వివరాలను తెలియజేస్తోందని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అన్నారు. 18-02-2026 రాత్రి సుమారు 8.30 గంటలకు కుమ్మెర గ్రామానికి చెందిన ఉండ్యాల శ్రీనివాస్ రెడ్డి (42) ఆలయ క్యూ నిర్వహణలో ఉండగా, చిలికేశ్వరం చంద్రకళ ఏ చాకలి కర్రెమ్మ, బౌరమ్మ క్యూ ను దాటేందుకు ప్రయత్నించారని, ప్రశ్నించగా అవమానకరంగా ప్రవర్తించారని ఫిర్యాదు చేశారు. అనంతరం చిలికేశ్వరం గణేష్ (బౌరమ్మ మేనల్లుడు) శ్రీనివాస్ రెడ్డిపై దూషణలతో కూడిన ఆడియో క్లిప్ గ్రామ వాట్సాప్ గ్రూప్‌లో ప్రచారం అయినట్లు పేర్కొన్నారు. తర్వాత గణేష్‌ను ప్రశ్నించిన సమయంలో రాయి తో దాడి చేసి తలకు గాయపరిచినట్లు, గణేష్‌తో పాటు అతని బంధువులు ఆశీర్వాదం, కీర్తి కలిసి శ్రీనివాస్ రెడ్డి, మధ్యవర్తి సంగం విష్ణువర్ధన్ రెడ్డిపై దాడి చేసినట్లు ఆరోపణల మేరకు జతీ. చీశీ. 53/2026 బ/o 118(1), 352 తీ/ష 3(5) దీచీూ కింద నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జతీ. చీశీ. 66/2026 బ/o 115(2), 352 తీ/ష 3(5) దీచీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

21-02-2026 ఉదయం 6.00 గంటలకు చిలికేశ్వరం మౌనిక (గణేష్ భార్య) తమ రెండు నెలల పాప స్పందించకుండా ఉండటంతో నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అనుమానాస్పద మృతిగా, కింద కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం షార్ట్ ఒపీనియన్ ప్రకారం శరీరంపై ఎటువంటి బాహ్య లేదా అంతర్గత యాంటీమార్టం గాయాలు కనిపించలేదు. తుది మరణ కారణం ఖీూ హిస్టోపాథాలజీ నివేదిక అనంతరం వెల్లడించబడుతుంది.

**అదనపు ఆరోపణలు - కొత్త కేసు నమోదు**

22-02-2026 న మౌనిక అదనపు ప్రకటనలో 18-02-2026 ఘటన సమయంలో శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ తుకారం రెడ్డి తదితరులు గణేష్‌ను ఒక గదిలో బంధించి ఇనుప రాడ్లు, కొబ్బరికాయలతో దాడి చేశారని, ఆ సమయంలో జరిగిన తోపులాటలో సంగం మధు రెడ్డి తన శిశువును తన్నడంతో ఆరోగ్యం క్షీణించి మృతి చెందినట్లు ఆరోపించారు. ఉన్నతాధికారుల పరిశీలన జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి. పాటిల్ మరియు డీఎస్పీ శ్రీనివాస్ కుమ్మెర గ్రామాన్ని సందర్శించి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. దర్యాప్తు కొనసాగుతోంది. చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి అని అన్నారు.



## కుమ్మెర ద్రోహులను భారత శిక్షాస్మృతి లో ఉన్న చట్టాలన్నీ పెట్టే శిక్షించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ డిమాండ్ కులోన్మాద దిష్టిబొమ్మను దహనం**

**చేసే ప్రయత్నం చేసిన సిపిఐ అడ్డుకున్న పోలీసులు తీవ్ర తోపులాట**

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన దురదృష్టకర ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని బాధ్యత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ తలపెట్టిన నిరసన కార్యక్రమం ఉద్రుత్యత్తతకు దారితీసింది సిపిఐ జిల్లా కార్యాలయం నుండి కుల ఉన్మాద దిష్టిబొమ్మను ఊరేగింపుగా తీసుకొచ్చి అంబేద్కర్ చౌరస్తాలో దాన్ని తగలబెట్టే ప్రయత్నం సిపిఐ శ్రేణులు చేశారు పెద్ద ఎత్తున తోపులాట జరిగింది. ఈ సందర్భంగా రోడ్డుపై బైఠాయించిన సిపిఐ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కుమ్మెర నిందితులను శిక్షించాలని బాధితులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. తదనంతరం నిరసన శిక్షణ శిబిరంలోకి వెళ్లి అక్కడ సభను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకపక్క దేశం ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతుందని పాలకులు ప్రకటిస్తున్న ప్పటికీ నేటికీ సమాజంలో కులం కంపు చెలరేగుతూనే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరికి మస్కా బన్నులో మతం కనిపిస్తుందని మరొకరికి రెండు నెలల పసిపాపలో కులం కనిపిస్తుందని మనుషులు ఎటువైపు వెళుతున్నారు. అర్థం కావడం లేదన్నారు. కారణాలు ఏవైనా జరిగిన సంఘటన అత్యంత దురదృష్టకరం దుర్మార్గంతో కూడిన ఒక తల్లి కడుపు కోత ఏ కవి ఏ నాయకుడు ఏ పార్టీ తీర్చలేనిది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు జరిగే న్యాయబద్ధమైన ప్రతి ఉద్యమంలో సిపిఐ తనవంతు పాత్ర పోషిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మారేడు శివశంకర్, బి రవీందర్, తప్ప కిరణ్కుమార్, మర్యాద వెంకటయ్య, ప్రేమ్కుమార్మ, ధుగౌడ్, గోపిచారి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యురాలు గుంటి అనూష, సంఘం కృష్ణ, బాలపీర్, గాలి హుస్సేన్, జి వెంకటస్వామి, జి శివ, పుట్ట కురుమయ్య, సింగోటి విజయ్, బి శివశంకర్, బి కురుమయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.





## “చెరువును తలపిస్తున్న చేర్యాల అంగడి చౌరస్తా”

**- పాలకులు మారినా ప్రగతికి నోచుకోని పరిస్థితి**

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 24 : చేర్యాల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నిత్యం రద్దీతో ఉండే ఈ ప్రాంతం జాతీయ రహదారి రావడంతో రోడ్డు ఎత్తుగా ఉండి మార్కెట్ లోతట్టు ప్రాంతానికి గురికావడం జరిగింది. ఇంతకు మునుపు ఈ ప్రాంతంలో మున్సిపల్ ఆఫీస్ ఉండి నిత్యం అధికారుల ఇదే దారి గుండా వెళుతూ వచ్చేవారు. అయినా ఏ అధికారి కూడా నీ ప్రాంతాన్ని చూసి చూడనట్టే వదిలేశారు. ప్రతి మంగళవారం మండలంలోని చుట్టుపక్క గ్రామాలతో పాటు ఇతర మండలాల నుండి ప్రజలు వేలాదిగా వస్తూ కూరగాయల సంతతో నిత్యం రద్దీగా ఉంటుంది. సోమవారం సాయంత్రం తేలికపాటి వర్షానికి ఈ ప్రాంతమంతా నీటితో నిండిపోవడంతో బాటసారులు, చిరు వ్యాపారులందరూ ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయంపై గత కొన్ని సంవత్సరాలుగా పత్రికలలో కథనాలు వెలువడినా మున్సిపల్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. గత కొన్ని సంవత్సరాల నుండి ప్రజలు పడుతున్న బాధలను చూసైనా ఇప్పటికైనా ప్రభుత్వం,మున్సిపల్ పాలకవర్గం స్పందించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని చిరు వ్యాపారులు బాటసారులు కోరుతున్నారు.

## డ్వాక్రా భవన నిర్మాణానికి భూమి పూజ



మిడ్జిల్. ఫిబ్రవరి 24 (జనం సాక్షి) : మండలంలోని వెలుగోముల గ్రామంలో సర్పంచ్ సువర్ణమ్మ. ఏ ఈ సత్య కృష్ణ ఆధ్వర్యంలో డ్వాక్ర భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడం జరిగింది. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్దపీట వేసింది మహిళలు మహిళా సంఘాల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు బ్యాంకుల ద్వారా తీసుకొని అభివృద్ధి చెందడంతో పాటు గ్రామంలోని సమావేశానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ క్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మమ్మ , వార్డ్ మెంబర్స్ నాగేశ్వర్ గౌడ్, కలమ్మ, చీమిడి రాములు, శ్రీను సల్మాన్, గ్రామ పెద్దలు, మోహన్ రెడ్డి, మన్యం రెడ్డి, లక్ష్మారెడ్డి, రఘుపతి రెడ్డి, శ్రీధర్ రావు, వెంకటయ్య, కృష్ణయ్య, కర్ణాకర్ రెడ్డి, శేఖర్ ,రాజేందర్ రెడ్డి, కృష్ణయ్య, వెంకటస్వామి, జయేందర్, బాలస్వామి, చెన్నయ్య, మాధవులు, తదితరులు పాల్గొన్నారు.

## హాల్ టికెట్ పై ప్రిన్సిపల్ సంతకం లేకున్నా పరీక్షలకు అనుమతి

**వనపర్తి జిల్లా ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య**

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 24
జనంసాక్షి
హాల్ టికెట్ పై ప్రిన్సిపల్ సంతకం లేకున్నా విద్యార్థులను పరీక్షలకు అనుమతిస్తామని వనపర్తి జిల్లా ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య తెలిపారు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందని, అలాంటి విద్యార్థులు మీసేవ, ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షకు హాజరు కావచ్చని డీఐఈఓ సూచించారు.





## గణిత ప్రతిభా పరీక్ష

**– విజేతలకు నగదు బహుమతులు అందజేసిన పందెం సుఖేందర్ రెడ్డి**

రేవల్లి, ఫిబ్రవరి 24 (జనంసాక్షి)
ఏదుల మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని 3–5 తరగతుల విద్యార్థులకు గణితంలో టేబుల్స్ గేమ్ కాంపిటీషన్ మండల విద్యాధికారి ప్రభాకర్ అధ్యక్షతన ఏదుల గ్రామానికి చెందిన పందెం సుఖేందర్ రెడ్డి సహకారంతో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి గణితంపై పట్టు సాధించాలని గణితం జీవితానికి మొదటి మెట్టని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరపడానికి తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని పేర్కొన్నారు. గణిత పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి బహుమతి 4000/– పి. మేఘన చీర్కపల్లి, రెండవ బహుమతి 3000/– గీతాంజలి అనంతపురం, మూడవ బహుమతి 2000/– ధనుష్ మాచుపల్లి, నాలుగో బహుమతి 1000/– అన్విత ఏదుల, ప్రోత్సాహక బహుమతి 500/– భరత్ చీర్కపల్లి విజేతలకు నగదు బహుమతి పందెం సుఖేందర్ రెడ్డి అందజేశారు.

## 11వ, 12వ వార్డుల్లో సమస్యలను పరిష్కరించిన మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్



అల్లంపూరు ఫిబ్రవరి24(జనం సాక్షి) : జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మున్సిపాలిటీ పరిధిలో 11వ, 12వ వార్డుల్లో మంగళవారం అర్ధరాత్రి భారీ వర్షం. పడడంతో దీంతో అక్కడికక్కడ పలు చోట్ల డ్రైనేజీల్లో నీటి నిల్వ ఏర్పడి సమస్యలు తలెత్తాయి. ఈ విషయం తెలుసుకున్న లిఅయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ వెంటనే వార్డులలో పర్యటించి బుధవారం. ఉదయం మున్సిపాలిటీ పరిశుద్ధ కార్మికుల సహాయంతో సమస్యను పరిష్కరించారు. ఈకార్యక్రమంలో లిబీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి , మురళి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఉప్పల ట్రస్ట్

కల్వకుర్తిరూరల్,ఫిబ్రవరి 24,(జనంసాక్షి):
కల్వకుర్తి నియోజకవర్గం,కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామం బచ్చులకూర బాలమ్మమరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,ఉప్పల వెంకటేష్ మృతురాలు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వర్కల్ల దేవయ్య,మాణిక్యరావు,పేర కృష్ణ ,పరుశరాములు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారి కుటుంబానికి న్యాయం జరగాలి

**చాకలి ఐలమ్మ యువజన సంఘం నాయకులు డిమాండ్**




అల్లంపూర్ ఫిబ్రవరి 24(జనం సాక్షి)
బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర చాకలి ఐలమ్మ యువజన సంఘం ఆధ్వర్యంలో కులరక్కసికి బలైన రెండు నెలల చిన్నారి కుమ్మెర జాతర లో నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన ఘోరమైన సంఘటనను వ్యతిరేకిస్తూ మద్దతుగా కుల సంఘాలు ప్రజా సంఘాలు రాజకీయ పార్టీల నాయకులు అదేవిధంగా అఖిలపక్ష కమిటీ నాయక్నులు పాల్గొని నిరసన తెలిపారు.
ఈ నిరసనలో భాగంగా వివిధ నాయకులు మాట్లాడుతూ మానవత్వాన్ని బతికిద్దాం మతాన్ని చంపేద్దాం అనే నిదానంతో ముందుకు వెళ్దామని ప్రజాసంఘాలు అన్నారు. అలాగే కొందరు నాయకులు అంటరానితనంతో కొన్ని కులాలని గుడికి దూరం చేసిన ఈ అగ్రకుల పెత్తందారుల వ్యవస్థ నాయకులు మిగతా కులాలను కూడా గుడికి దూరంగాచేసేకుట్రలోభాగంగా పనిచేస్తున్నారని వారు అన్నారు అలాంటివారిని ఈ భారత రాజ్యాంగ వ్యవస్థలో కచ్చితంగా అడ్డుకోవాల్సిందే వారు డిమాండ్ చేస్తున్నారు వారు మాట్లాడుతూ ఈ చిన్నారి హత్య భాగస్తులైనటువంటి ప్రతి ఒక్కరిని చట్టపరంగా కఠిన శిక్ష విధించేదాకా ఈ పోరాటాలు కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సీనియర్ ఎమ్మార్పీఎస్ ఆంజనేయులు, నాగర్ దొడ్డి వెంకట రాములు, రెడ్ క్రాస్ తహీర్, రంగు మద్దిలేటి, తుపత్రాల వీరేష్, రాజారత్నం, కురువ పల్లయ్య, చాకలి ఐలమ్మ యువజన సంఘం నాయకులు డాన్స్ మాస్టర్ వీరేశు, రామాంజనేయులు, పులికల్ నర్సిములు, హోటల్ అంజి, తిమ్మప్ప వెల్డింగ్, వీరేష్ న్యూ, ఈనాడు వీరేష్, ఉద్యోగ సంఘ నాయకులు లోకరాజు , అశోక్ తదితరులు .పాల్గొన్నారు.

## ఆది శంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ట ఏర్పాట్లు



### పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు

సదాశివపేట, ఏప్రిల్ 24 ( జనం సాక్షి) ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ ఆశ్రమంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆది శంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ట నిమిత్తము నూతంగా నిర్మిస్తున్న మండప నిర్మాణానికి మంగళవారం పూజా కార్యక్రమం నిర్వహించారు. పూర్తిగా టేకు కట్టెను ఉపయోగించి అద్దాల మేడను నిర్మించుటకు బర్దిపూర్ ఆశ్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు చేతుల మీదుగా ప్రతేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత మహారాజ్, డా. సిద్దేశ్వర నందగిరి మహారాజ్ ల



సమక్షంలో వేదంపండితుల మంత్రోచ్ఛారణల నడుమ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం, రాజు పటేల్, నర్సింలు, మన్నె మల్లేశం, పండితులు, పి. ఎం ఆర్ యువసేన నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు కళ్యాణి లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

అల్లంపూర్ ఫిబ్రవరి 24(జనం సాక్షి)
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీలో అలంపూర్ చౌరస్తా – అల్లంపూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు బుధవారం ఉదయం 10 గంటల సమయంలో అయిజ మండలంలోని గ్రామాలు, ప్రజలు.అయిజ మున్సిపాలిటీ కి చెందిన ప్రజలు కళ్యాణ లక్ష్మి . షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు తెలిపారు. కావున ప్రజలు తప్పకుండా హాజరు కాగలరు. అల్లంపూర్ ఎమ్మెల్యే విజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి అయిజ మండల పరిధిలోని ప్రజలు



గమనించగలరుడ అయిజ మున్సిపాలిటీ పరిధిలో ప్రజా ప్రతినిధులు , పార్టీ నేతలు కార్యకర్తలు రాగలరని ఒక ప్రకటనలో తెలిపారు.

## కస్తూర్బా గాంధీ స్కూల్ ఆకస్మిక తనిఖీ చేసిన సర్పంచ్



వెల్దండ ఫిబ్రవరి 24 ( జనంసాక్షి ): నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మంగళవారం సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో నెలకొన్న సమస్యలను విద్యార్థులతో నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా శ్రద్ధగా చదువుకొని మంచి ఫలితాలను సాధించి, పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్రవంతి, పంచాయతీ కార్యదర్శి గిరి గౌడ్, ముదిగొండ రమేష్, ఉపాధ్యాయురాలు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 24(జనం సాక్షి):రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన అరయవ్,అలైన్ 2వ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో, టాక్సీ మరియు పోలీస్ వాహన డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ రోడ్డు ప్రమా దాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని, ముఖ్యంగా డ్రైవర్లకు కలర్ బ్లైండ్, వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం జరుగుతుంది అని అలాంటి వారికి చికిత్స ద్వారా కంటి వైద్య పరీక్షలు నిర్వహించు కొని తగిన జాగ ముఖ్యంగా డ్రైవర్లకు సమస్యలు లేకుండా కంటి చూపు సక్రమంగా ఉండటం అత్యవ సరమని తెలిపారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని చెప్పారు.జిల్లా వ్యాప్తంగా ఆటో, టాక్సీ డ్రైవర్‌కు కంటి వైద్య



పరీక్షలు నిర్వహించా లనే ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని, ఈ కార్యక్రమంలో అవసరమైన వారికి ఉచి తంగా కళ్లద్దాలు అందించ డమే కాకుండా, తగిన చికిత్సలు కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందించబడతాయని ఎస్పీ వివరించారు.డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై పలు ముఖ్య సూచనలు చేశారు. వాహనాలు నడిపేటప్పుడు వేగ పరిమితులను తప్ప నిసరిగా పాటించాలని, ట్రాఫి క్ సిగ్నల్స్, రహదారి సూచనలను పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, కారులో సీట్ బెల్ట్ మరియు ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని తెలిపారు. డ్రైవింగ్ సమయం లో సెల్ ఫోన్ వినియోగించ రాదని, అలసట లేదా నిద్రలే మి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, ప్యూసీ, రిజిస్ట్రేషన్ వంటి పత్రాలు చెల్లుబాటు అయ్యేలా చూసు కోవాలని, బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడగలదని ఎస్పీ పేర్కొ న్నారు. ఈ శిబిరం ద్వారా మొత్తం 70 మంది డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని, రోడ్డు భద్ర తపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి సహ కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హాక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సి ఐ.శివ శంకర్, ఆర్ ఐ లు నరసింహ, విజయ్ భాస్కర్, కంటి వైద్య నిపుణు లు డాక్టర్ లు సునీల్,మల్లికా, సాయి ఆదిత్య, కనిగిరి శేఖర్ టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య, ఆర్ ఎస్సై లు శ్వేత, శిరీష, పోలీస్ అధికారులు, సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన అన్ని కట్టడాలను తొలగించాలి

వీపనగండ్ల,ఫిబ్రవరి 25( జనం సాక్షి )
వీపనగండ్ల మండల కేంద్రంలో భూ సర్వే సంఖ్య 721లో గల 16 ఎకరాల 20 గుంటల ప్రభుత్వ భూమి కొంత భాగం కబ్జాకు అవుతున్న విషయం గత కొన్ని రోజులుగా జనం సాక్షి దినపత్రిక ప్రచురిస్తున్న విషయం తెలిసిందే.స్థానిక పోలీస్ స్టేషన్ కి ఎదురుగా కొంత భాగంలో వైయస్ వెంకటయ్య అనే వ్యక్తి ప్రభుత్వ భూమిలో తాత్కాలికంగా పశువుల, ట్రాక్టర్ల నిలుపుదల కోసం కొంత ఆవాసాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.అధికారులు ఇది ప్రభుత్వ భూమి అని వెంటనే ఖాళీ చేయమని నోటీసులు ఇవ్వడంతో కబ్జాలో ఉన్న వ్యక్తి మా అన్న ఆరోగ్యం బాగోలేనందున ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకు వెళుతున్నానని వారం రోజులు సమయం ఇవ్వండి ఖాళీ చేస్తాను అని అధికారులకు చెప్పడం జరిగిందని బాధితుడు అన్నారు. కానీ అధికారులు ఎలాంటి కనికరం లేకుండా మరుసటి రోజే నేను గ్రామంలో లేని సమయంలో జెసిబి సహాయంతో అధికారులు కక్షపూరితంగా తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న నిర్మాణాలను తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు.721 సర్వే సంఖ్య భూమిలో నేను ఒక్కడినే అక్రమ నిర్మాణాలు చేపట్టలేదని, కొందరు అగ్రవర్ణ కులాలకు సంబంధించిన వాళ్ళు ఇదే సర్వే నెంబర్లు ఇల్లు నిర్మించుకొని కబ్జా చేసినట్టుగా నా దగ్గర





ఆధారాలు ఉన్నాయని క్షాకారులు మాత్రం,బీసీ వర్గానికి చెందిన నాపైన కక్షపూరితంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు.బీసీ వర్గానికి చెందిన నాకు ఒక న్యాయం? అగ్రవర్ణాలకు చెందినవారికి ఇంకో న్యాయమా?అధికారులను ప్రశ్నించారు.ప్రభుత్వ సర్వేయర్ తో అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది భూ సర్వే నెంబర్ 721 లో గల 16 ఎకరాల 20 గుంటల భూమిని కొలిపించి సక్రమంగా ప్రజలకు ఇచ్చేవరకు అధికారులు, గ్రామ పాలన యంత్రాంగం కబ్జాలో ఉన్న ప్రతి ఒక్కరి అక్రమ నిర్మాణాలను తొలగించేంతవరకు నేను తాత్కాలికంగా ఏర్పరచుకున్న నిర్మాణాన్ని తొలగించే లేదని అన్నారు. గ్రామంలో హరిజనవాడ చివరిలో ఉన్న కొంత భూమిని మా ఓ మాజీ సర్పంచ్ కాల్వ వరకు కంచవేసి కబ్జా చేస్తున్న అధికారులు చూస్తూ ఉన్నారే తప్ప అక్రమ నిర్మాణం అని తెలిసిన ఇప్పటివరకు తొలగించలేదని అధికారులను ప్రశ్నించారు.అగ్రకుల వర్ణానికి చెందిన మాజీ సర్పంచ్ కావున అధికారులు ఎలాంటి చర్య తీసుకోలేదని, బిసి వర్గానికి చెందిన నన్ను మాత్రం వేధింపులకు గురి చేస్తున్నారని వాపోయారు.గ్రామ ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని జిల్లా అధికారులను కలిసి తనకు జరిగిన అన్యాయం వివరిస్తానని అన్నారు.ఈ సర్వే నెంబర్ లో అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తులు శాశ్వతంగా ఇల్లు నిర్మించుకున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా తాత్కాలికంగా నిర్మించుకున్న షెడ్ ను మాత్రమే కూల్చడంలో మతలబు ఏంటి అని అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది, జిల్లా అధికారులు స్పందించి గ్రామ పరిసర ప్రాంతాలతో పాటు గ్రామంలో కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకోవాలని అన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

తెలకపల్లి ఫిబ్రవరి 24, (జనం సాక్షి):స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులలో విద్య ఆసక్తిని, నాయకత్వపు లక్షణాలు, పాలనా బాధ్యత,ప్రజాస్వామ్య విలువలను పెంచుతుందని పాఠశాల ప్రిన్సిపల్ సంగీతలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్. ఆర్ . పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థి ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థి ఉపాధ్యాయుల చక్కటి వేషధారణ, బోధించే విధానం వారి ఒక్కరోజు పరిపాలనకు మంచి అభినందనలు లభించాయి. అనంతరం నిర్వహించిన అభినందన సభలో చక్కగా బోధించిన విద్యార్థి ఉపాధ్యాయులకు పాఠశాల నిర్వాహకులు బహుమతులు ప్రధాన




చేశారు. విద్యార్థి డీఈవోగా కె సహస్ర, ఎంఈఓ గా సాత్విక్, ప్రిన్సిపల్ గా సిద్ధార్థ, రితీష్ , వైస్ ప్రిన్సిపాల్ గా నానంద్ తోపాటు మరికొందరు మంది విద్యార్థి ఉపాధ్యాయులు గా బాధ్యతలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సంగీతలక్ష్మి తోపాటు వైస్ ప్రిన్సిపల్ గాయత్రి, నిర్వాహకులు, ఉపాధ్యాయులు విద్యార్థి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## మున్సిపల్ సిబ్బందితో ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు పోయించిన 16 వ వార్డ్ కౌన్సిలర్ ఎస్ మద్దిలేటి

అల్లంపూర్ ఫిబ్రవరి 24(జనం సాక్షి)
కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల లో భాగంగా బుధవారం నాడు ఏఐసిసి కార్యదర్శి మాజీ శాసనసభ్యులు లిడాక్టర్ సంపత్ కుమార్ గారిలి ఆదేశానుసారం మొదటి విడతలో శాంక్షన్ అయినా సౌజన్య ఔ/శీ క్రాంతి కు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి బుధవారం మున్సిపాలిటీ సిబ్బంది తో కలిసి 16వ వార్డు కౌన్సిలర్ లిఎస్ మద్దిలేటిలి ఆధ్వర్యంలో ముగ్గు పోయించడం జరిగింది.
ఇట్టి కార్యక్రమానికి వార్డ్ కాంగ్రెస్ నాయకులు బాలరాజు మున్సిపాలిటీ సిబ్బంది నరేష్, మహేష్ లు పాల్గొన్నారు.

## 11వ, 12వ వార్డులలో డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించిన మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్



అల్లంపూర్ ఫిబ్రవరి 24(జనం సాక్షి)
జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం లో అయిజ మున్సిపాలిటీ 11వ, 12వ వార్డుల్లో సోమవారం అర్ధరాత్రి వర్షం కురిసినందున వలన డ్రైనేజీల్లో నీటి నిల్వ ఏర్పడి సమస్యలు తలెత్తాయి. అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సి.ఎం. సురేష్ వెంటనే మంగళవారం వార్డుల్లో పర్యటించి , పరిశుద్ధ కార్మికుల సహాయంతో సమస్యను పరిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కాలర్షిప్లు అందజేత

వెల్దుర్తి ఫిబ్రవరి 24 జనం సాక్షి
విడుదలైన నేషనల్ మింట్ మెరిట్ స్కాలర్షిప్ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యెల్దుర్తి యందు 8వ తరగతి చదువుతున్న నాలచెరువు సాయి సన్నిహిత్ ఎంపిక కావడం జరిగింది. ఈ స్కాలర్షిప్ నందు ఎంపికైన విద్యార్థులకు 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం 12000 రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతుంది. ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య మరియు ఉపాధ్యాయ బృందం మంగళవారం రోజున అభినందించడం జరిగింది.





## సీఎంఆర్ఎఫ్ ఆరోగ్య భద్రతకు భరోసా

**సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**

వెల్దండ ఫిబ్రవరి 24 ( జనంసాక్షి ):
సీఎం సహాయ నిధి పేద ప్రజల ఆరోగ్య భద్రతకు భరోసా, వారి ప్రాణాలకు సంజీవనిలా పనిచేస్తుందని వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మండల కేంద్రానికి చెందిన టి. స్వరణ్ సింగ్ కు మంజూరైన రూ. 13 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును సర్పంచ్ బాధితునికి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల ఆస్పత్రి ఖర్చులకు తక్షణ సహాయంగా, నిరుపేదలకు వరం లా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం యూత్ మండల అధ్యక్షుడు బొక్కల శ్రీను, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్, రమేష్, శివరాజ్, ఎరుకలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీయూఎఫ్ జిల్లా చైర్మన్‌గా జంగిలి నిరంజన్

**తెలంగాణ ఉద్యమకారుల జిల్లా చైర్మన్ జంగిల్ నిరంజన్ ఎన్నిక**

వెల్దండ ఫిబ్రవరి 24 ( జనంసాక్షి ) :
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాగర్ కర్నూల్ జిల్లా చైర్మన్ గా వెల్దండ మండల కేంద్రానికి చెందిన జంగిలి నిరంజన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



మంగళవారం జిల్లా కేంద్రం లో జరిగిన ఓ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ కుమార్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను రాష్ట్ర అధ్యక్షులు శాలువాలతో సన్మానించారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు రాష్ట్ర అధ్యక్షుడుని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ.. స్వరాష్ట్ర తెలంగాణ సాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకమని, వారి పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, పోరాటం ఉద్యమాలు చేయకుండా ఏది సాధించలేమని అన్నారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా చైర్మన్గా ఎన్నుకున్నందుకు ఉద్యమకారుల సమస్యలపై పోరాడుతానని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు రాష్ట్ర కమిటీ సభ్యులు, మండల నాయకులు కొమ్ము నాగేష్, జంగిలి ఆనంద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజి మార్కెట్ వర్తక సంఘమా ఆధ్వర్యంలో చైర్మన్, వైస్ చైర్మన్ లకు సన్మానం

సదాశివపేట ఫిబ్రవరి 24(జనం సాక్షి)
సదాశివపేట పురపాలక సంఘం నూతన చైర్మన్, వైస్ చైర్మన్ లను సన్మానించిన గంజి మార్కెట్ వర్తక సంఘం సభ్యులు సన్మానించారు. మంగళవారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ గంజి మార్కెట్ వర్తక సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరు లను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లు మాట్లాడుతూ మార్కెట్ యాడ్ వర్తక సంఘం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ,వర్తక సంఘం గౌరవాధ్యక్షుడు కొత్త రమేష్, అధ్యక్షుడు గుద్దేటి విశ్వేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ నిజాంపురం అశోక్, సెక్రటరీ వెన్ను ప్రమోద్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఓదెల రవీందర్, కోశాధికారి తాటికొండ వైద్యనాథ్, కమిటీ మెంబర్లు కొత్త రమేష్, మాలే శ్రీనివాస్, బెజగం ఆంజనేయులు, ఓం ప్రకాష్, ఆమ్రాధి రాజప్ప, సత్యనారాయణ, తాటికొండ రాజయ్య, కాశీనాథ్, బసెట్టి సిద్దన్న, సాయిరాం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు కొత్త లక్ష్మణ్, కొమ్మ రమేష్ పాల్గొన్నారు.



## మండల వ్యాప్తంగా కురిసిన చిరుజల్లులు..





కృష్ణ, ఫిబ్రవరి 24 (జనం సాక్షి): కృష్ణ మండల వ్యాప్తంగా సోమవారం రాత్రి ఒక్కసారిగా ఆకాశం మబ్బు లతో కమ్ముకుని చిరుజల్లు కురిచాయి. రాత్రి నుండి ఉదయం దాకా వాతవరణము ఒక్కసారిగా మార్పు చోటుచేసుకుంది. సుమారు నాలుగు గంటల పాటు పలుచోట్ల చినుకులు పడటంతో గ్రామాల్లో చల్లని గాలులు నుంచి ఎండ విడిచి నుంచి ఉపశమనం లభించడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. రైతులు ఈ చిరుజల్లులను శుభ సూచికంగా భావిస్తున్నారు. భూమిలో తేమను పెంచుతుంది. తద్వారా రాబోయే సాగుకు ఉపయోగపడుతుంది అని రైతులు తెలిపారు. కొత్తగా వేసవి ముందస్తుగా కురిసిన చిరుజల్లులు మండల ప్రజలకు చల్లని ఉపశమనం అందించాయి.

## రాష్ట్రస్థాయి సీఎం కప్పు క్రీడా పోటీల్లో విద్యార్థి ఉత్తమ ప్రతిభ

**కాంస్య పతకం సాధించిన చైతన్య విద్యార్థి ప్రవీణ్**

**అభినందించిన ఎంపీడీవో శంకర్**



సంగారెడ్డి, ఫిబ్రవరి 24 ( జనంసాక్షి )
ఈనెల 22,23 తేదీలలో హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో రాష్ట్రస్థాయిలో జరిగిన సీఎం కప్- 2025 క్రీడ పోటీలలో చౌటకూర్ మండలంలో జూనియర్ అసిస్టెంట్ కే. శైలజ కుమారుడు ప్రణవ్ రాష్ట్రస్థాయి బ్యాట్మెంటన్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించారు. విద్యార్థి ప్రవీణ్ సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి లోని శ్రీచైతన్య పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.శంకర్ మాట్లాడుతూ... ఎలాంటి కోచింగ్ లేకుండా రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి మెడల్ సాధించిన ప్రణవ్ను అభినందించారు. ఇలాగే అంచలంచెలుగా ఎదుగుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థిని ప్రణవ్ ను అభినందించిన వారిలో చౌటకూర్ ఎంపీ ఓ సువర్ణ , ఏపీవో రామ్మోహన్ మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది మహేశ్వర్ రెడ్డి , వహీద్ యాదగిరి ఉన్నారు.

## పాడి పంటలతో శోభితం కావాలి : ఎమ్మెల్యే సునీతా

శివ్వంపేట ఫిబ్రవరి 24 జనంసాక్షి :
భగవంతుని ఆశీర్వాదం ఈ ప్రాంత ప్రజలపై ఉండాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీమల్లికార్జున స్వామి, గంగమ్మ తల్లి జాతర ఉత్సవాలకు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకుల తో కలిసి ఆమె హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భగవంతుని కరుణాకటాక్షాలతో పాడి పంటలతో ఈ ప్రాంతం సుభిక్షంగా శోభితం కావాలన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే తిమ్మాపూర్ గ్రామంలో గ్రామస్తులందరు సమిష్టిగా గ్రామ దేవతల ఉత్సవాలు నిర్వహించడం సంతోషకర విషయమన్నారు. పూజలు ముగిసిన తర్వాత అతిథులుకు ఆలయల నిర్వాహకులు



తీర్థప్రసాదాలను అందజేశారు. పూజలు ముగిసిన తర్వాత గ్రామానికి చెందిన పార్టీ నాయకులు ఆంజనేయులు తల్లి పెంటమ్మ మరణించగా బాధిత కుటుంబాన్ని మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, సర్పంచ్ గుణంగారి రాజు, ఉపసర్పంచ్ శ్రావణి ప్రవీణ్ గౌడ్, ఎంచర్ల లింగం యాదవ్, ముత్యాలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




## నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్‌కు విద్యార్థులు

తూప్రాన్ ఫిబ్రవరి 24 (జనం సాక్షి):
తూప్రాన్‌లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కు చెందిన ఆరుగురు విద్యార్థులు నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ తెలిపారు. ఈ విజయంతో పాఠశాల విద్యా నాణ్యత, విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల నిబద్ధత స్పష్టంగా ప్రతిఫలించాయని ఆయన పేర్కొన్నారు. ఎంఇఒ డా. పర్వతి సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ విశిష్ట ఫలితం పాఠశాలలో అమలు చేస్తున్న సమర్థవంతమైన బోధనా విధానాలకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. విద్యార్థులను లక్ష్యసాధన వైపు దారితీసిన ఉపాధ్యాయుల అహర్నిశల శ్రమ ప్రశంసనీయమని పేర్కొన్నారు.
భవిష్యత్తులో మరింత ఉన్నత ఫలితాలు సాధిస్తూ పాఠశాల ప్రతిష్ఠను మరింతగా పెంపొందించాలని ఆకాంక్షిస్తూ, విద్యార్థులు ఇలాంటి విజయాలను స్ఫూర్తిగా తీసుకుని మరింత కృషి చేయాలని అన్నారు.

## వైభవంగా ముగిసిన రేణుకా ఎల్లమ్మ జాతర

నారాయణపేట ఫిబ్రవరి 24(జనం సాక్షి):నారాయణపేట జిల్లా మండలంలో ప్రసిద్ధి చెందిన లింగంపల్లి ఎల్లమ్మ జాతర ఉత్సవాలు మంగళవారంతో వైభవంగా ముగిసాయి.ఈ జాతర 5 వారాలపాటు జరుగుతుంది.ప్రతి మంగళవారం భక్తులు తరలివచ్చి అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు.గతనెల ప్రారంభమైన అమ్మవారి జాతర ఉత్సవాలు మొదటి వారం మహిళా పూజారి సాయమ్మ భవిష్యవాణి వినేందుకు వివిధ రాష్ట్రాల నుంచి తరలి వచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.ఆతరువాత ప్రతి మంగళవారం భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నారు.ఈ ఆఖరి మంగళవారం భక్తులు అమ్మవారి జాతరకు పోటెత్తారు.భక్తులు అమ్మవారిని దర్శించుకుని కోళ్లు,మేకలు బలిచ్చి బోనాలు సమర్పించి తీర్చుకున్నారు.



# మూగజీవాల పట్ల దాతృత్వం చాటుకున్న డిపిఆర్ఓ

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24 (జనం సాక్షి):
మెదక్ జిల్లా కేంద్రంలో ఉదయం స్టేడియం వద్ద క్రికెట్ ప్రాక్టీస్ నెట్ నందు దురదృష్టవశాత్తు చిక్కుకొని ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న అడవి కుందేలు పిల్లను ఉదయం వాకింగ్ లో భాగంగా అటుగా నడిచి వెళ్తున్న డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, మెదక్ పశువర్ధక శాఖ డాక్టర్, ఎండి కాజా సలావిద్దీన్, ఏపీఆర్ఓ బాబు, గమనించారు.

వెంటనే స్పందించిన డి పి ఆర్ ఓ చలించిన హృదయంతో మానవీయ కోణంలో వెంటనే దానిని రక్షించి మెదక్ పశువర్ధక డాక్టర్ గారు వద్దకు తీసుకువెళ్లగా చికిత్స అందించారు. ప్రస్తుతం అది కోలుకున్నది. ఈ సందర్భంగా డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు మాట్లాడుతూ పశు పక్షాదులు మూగజీవాలు పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని వేసవి తాపాన్ని తట్టుకోలేక తాగునీటి కోసం చెలిమలు, ఇండ్ల వద్ద కుళాయిలు గోలే లు వద్దకు జంతువులు వచ్చే అవకాశం ఉందని, ప్రజలు వాటికి ఎటువంటి హాని తలపెట్టకుండా ఉండాలన్నారు. మూగ జీవాలు పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉంటే



ఆ భగవంతుని కరుణాకటాక్షాలు మనకు సిద్ధిస్తాయని వెల్లడించారు. ప్రతి ఒక్కరు మూగజీవాలను పరిరక్షించాలని చెప్పారు.

# పార్టీలకు అతీతంగా జహీరాబాద్‌ను అభివృద్ధి చేసుకుందాం

## జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్





జహీరాబాద్,ఫిబ్రవరి 24(జనం సాక్షి):పార్టీలకు అతీతంగా అందరం కలసి జహీరాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందామని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ అన్నారు.మంగళవారం న మున్సిఫల్ చైర్మెన్ మహమ్మద్ యూనిస్ అధ్యక్షతన జహీరాబాద్ పురపాలక సంఘశీ మొదటి సర్వ సభ్య సమావేశం జరిగింది.ఈ సందర్భంగ యంపి నూతనంగా ఎన్నికైన పురపాలక సంఘశీ చైర్మెన్,వైస్ చైర్మెన్, కౌన్సిలర్ లను శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... రాబోయే కాలంలో పట్టణం చాల అభివృద్ధి చెందబోతుందని అందుకు అందుకు అనుగుణంగా పట్టణాన్ని అందరం కలసి అభివృద్ధి చేసుకోవాలన్నారు.అందుకు కావలసిన నిధులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి తేవడానికి కృషి చేస్తానన్నారు.రాబోయే కాలంలో పట్టణానికి బుల్లెట్ రైలు కూడా రానుందని అయన అన్నారు.ఈ సమావేశంలో పట్టణంలోని డంపింగ్ యార్డులో పేరుకపోయిన చెత్తకుప్పలను చదును చేయడానికి,పట్టణంలోని 37 వార్డులలో వీధిదీపాల కొనుగోలు-మరత్తులకోసం,పురపాలక సంగంలోని చెడిపోయిన ట్రాక్టర్ల మరమ్మత్తుల కోసం రూ. 10 లక్షల రూపాయల చొప్పున మొత్తం రూ.30 లక్షల రూపాయల బడ్జెట్టును చైర్మెన్ సభ్యుల ఆమోదం కోసం సర్వ సభ్య సమావేశంలో ప్రవేశపెట్టారు.వీటిపై పక్ష ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదాల అనంతరం సభ్యులు ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా పలువురు సభ్యులు తమ తమ వార్డులలో వున్న సమస్యలను ఛైర్మెన్ దృష్టికి తీసుకవచ్చారు.మురికికాలువలు,మంచినీరు, వీధిదీపాల వంటి సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకు వచ్చారు.అనంతరం చైర్మెన్ మాట్లాడుతూ సభ్యులందరి మద్దతుతో పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు.వార్డుల్లో వున్న సమస్యలను అన్నింటిని పరిష్కరించడానికి తన శాయ శక్తుల కృషిచేస్తానన్నారు.ఈ సమావేశంలో వైస్ చేర్మెన్ శిరీష ,వివిధ వార్డు కౌన్సిలర్ లు,ఆర్డీఓ,మున్సిఫల్ కమిషనర్,అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా డిగ్రీ కళాశాలలో ఫుడ్ ట్రేడ్

## ఫుడ్ ట్రేడ్ ద్వారా విద్యార్థినులలో చదువుతూ సంపాదించడం అనే స్ఫూర్తిని పెంపొందించవచ్చు
## కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి): నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల పరిధిలోని పాలెంలో గల శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో మంగళవారం ఘనంగా ఫుడ్ ట్రేడ్ (ఆహారం వాణిజ్యం) కార్యక్రమాన్ని ఎంటర్ ప్రెన్యూర్షిప్ ఆద్వర్యంలో కన్వీనర్ డాక్టర్ కే సుష్మ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. డాక్టర్ పి రాములు వెల్లడించిన వివరాల ప్రకారం ఫుడ్ ట్రేడ్ లో 23 స్టాళ్లు ఏర్పాటు చేయగా, విద్యార్థినులు స్వయంగా వండిన రుచికరమైన, ఆరోగ్యకరమైన వంటకాలతో స్టాళ్లు నిర్వహించారని తెలిపారు. విద్యార్థులు 101 రకాల వంటకాలను ప్రదర్శించారని అన్నారు. అతిథులు మరియు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు వివిధ రుచులను ఆస్వాదించి, విద్యార్థినిలను అభినందించారు. అనంతరం ముఖ్య అతిథి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు మాట్లాడుతూ, విద్యార్థినులలో చదువుతూ సంపాదించడం అనే స్ఫూర్తిని పెంపొందించడం, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని అన్నారు. చదువుతో పాటు, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల సమన్వయం, సామాజిక నైపుణ్యాలను పెంచడమే కాకుండా విద్యార్థులలో బిజినెస్ డెవలప్ మెంట్ స్కిల్స్ ను కూడా అభివృద్ధి చేసే అవకాశం కల్పిస్తాయని అన్నారు. ఈ ఫెస్టివల్ కళాశాలలో ఆనందభరితమైన వాతావరణాన్ని కల్పించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ డా. వర్కాల శ్రీనివాసులు, అధ్యాపక బృందం డా. సి నాగరాజు, శివ దొడ్ల, డా.స్వప్న, డా.నాగలింగం, వెంకటేష్, రమేష్, ప్రవళిత, మనోజ్, ప్రకాష్, మహేశ్వర్, యాదగిరి, రాములు తో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.





# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

## - ఊర్కొండ ఎస్సై కృష్ణదేవ

ఊర్కొండ ఫిబ్రవరి 24, (జనం సాక్షి) : రోడ్డు భద్రత నియమాల పై అవగాహన పెంచుకుని ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని ఎస్సై కృష్ణదేవ అన్నారు. మండల కేంద్రంలోనీ జాతీయ రహదారిపై వాహనదారులకు ,ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు.రహదారుల భద్రత అనేది ఒకరి బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, వేగ పరిమితులకు లోబడి డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపరాదని అన్నారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ మాట్లాడవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై అంజన్ రావు, లచ్చి నాయక్, హెడ్ కానిస్టేబుల్ లు వెంకోజీ, మహమూద్, పోలీస్ సిబ్బంది వెంకన్న, హర్షా వాహనదారులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం...



నారాయణపేట పిబ్రవరి24 (జనం సాక్షి): వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు గత 14సంవత్సరాలుగా చలివెంద్రాన్ని స్వామి వారి భక్తులు రవిగౌడ్ వినోద్ ఏర్పాటు చేయడం అభినందనీయమని లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్ అన్నారు.రాఘవేంద్ర స్వామి జయంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన చలివెంద్రాన్ని ప్రారంభించి అయన మాట్లాడుతు వేసవి కాలాన్ని ద్రుష్టి లో ఉంచుకొని ప్రతి సంవత్సరం 14ఏళ్ళ నుండి ప్రజల దాహర్తి తీర్చడం పుణ్య సార్ధకమని అన్నారు.అనంతరం గీత మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈసందర్బంగా ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు గీత విశ్వనాధ్ మాట్లాడుతు ప్రతి ఒక్కరు భగవంతుని సేవలో తరించాలని అప్పుడే మానవ జన్మకు సార్ధకత లభిస్తుందని అన్నారు.

# ఇందిరమ్మ ఇంటికి ముగ్గు

## - 16వ వార్డ్ కౌన్సిలర్ ఎస్ మద్దిలేటి

అల్లంపూర్ ఫిబ్రవరి 24 (జనం సాక్షి)
కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల లో భాగంగా మంగళవారం ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సంపత్ కుమార్ ఆదేశానుసారం మొదటి విడతలో శాంక్షన్ అయినా సౌజన్య క్రాంతికు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మంగళవారం మున్సిపాలిటీ సిబ్బంది తో కలిసి 16వ వార్డు కౌన్సిలర్ లిఎస్ మద్దిలేటిలి ఆధ్వర్యంలో మార్కింగ్ పోయించారు. ఈ కార్యక్రమానికి వార్డ్ కాంగ్రెస్ నాయకులు బాలరాజు మున్సిపాలిటీ సిబ్బంది నరేష్, మహేష్‌లు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డికి హార్వర్డ్ కెన్నెడీస్కూల్ నుంచి ఆహ్వానం: ఎమ్మెల్యే కసిరెడ్డి





కల్వకుర్తిరూరల్,ఫిబ్రవరి 24,(జనంసాక్షి)అమెరికాలో హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ నుంచి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అరుదైన ఆహ్వానంలభించినట్లు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. మొదటిసారి నిర్వహిస్తున్న ఏఐ పాలసీ సింపోజియంపై ప్రసంగించాలని ఆహ్వాన పత్రికలో పేర్కొన్నారు.భారతదేశం నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక్కరికి ఆహ్వానం అందడం విశేషం అన్నారు.డేటా సెంటర్లు ఎనర్జీ సిస్టమ్స్, కంప్యూటర్ కారిడార్స్ ప్రభావం పై ప్రధాన చర్చ అక్కడ ఉంటుందని ఎమ్మెల్యే కసిరెడ్డి అన్నారు.

## వైభవంగా రాఘవేంద్ర స్వామి జయంతి ఉత్సవాలు



నారాయణపేట ఫిబ్రవరి24 (జనం సాక్షి): కలియుగంలో రాఘవేంద్రస్వామి నామస్మరణలతో కోరిన కోర్కెలు తీరడంతో పాటు కష్టాలు తొలుగు తాయని విద్వాన్ అనిల్ దేశాయ్ జ్యోషి రఘుప్రేమ్ చారిలు అన్నారు. మంగళవారం రాఘవేంద్ర స్వామి దేవాలయంలో స్వామి వారి 431జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. విశేషా పంచామృతా భిషేకం పుష్పార్చన హరిదాసుల సంకీర్తనలతో పల్లకి సేవా మహా రథోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాఘవేంద్ర స్వామి పేట పుడమిలో వెలిసి నిత్య పూజ లందుకోవడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహా స్వామి రాఘవేంద్ర సేవా సమితి సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



వీపనగండ్ల, ఫిబ్రవరి 24 (జనం సాక్షి) : వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో జిల్లా పర్యాటక అధికారి నరసింహ,గ్రామ సర్పంచ్ బండారు రాముడు,ఉప సర్పంచ్ తడకల రంగమ్మ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో లబ్ధిదారులకు ఎలాంటి ఆలస్యం కాకుండా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేయడం సంతోషకరమని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు.బోయ బాలీశ్వరయ్య,బిరికల స్వామి,ఎండి షామా తదితరులు చెక్కులు అందుకున్న వారిలో ఉన్నారు.

# సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడి

తూప్రాన్ ఫిబ్రవరి 24( జనం సాక్షి):: సేంద్రీయ వ్యవసాయంతో అధిక దిగుబడి వస్తుందని డాక్టర్ ప్రతాప్ రెడ్డి తెలిపారు. గుండారెడ్డిపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) సౌజన్యంతో రైతులకు ప్రకృతి వ్యవసాయం, ప్రస్తుతం వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి గంగుమల్లు మాట్లాడుతూ పంటలలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. నేలలో సేంద్రియ కర్బనం ప్రాముఖ్యత గురించి మరియు దానిని ఎలా పెంచుకోవాలో వివరించడం జరిగింది.రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలు,



యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గూర్చి, భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగం పై అవగాహన, పంటల మార్పిడి వంటి అంశాల గూర్చి విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యానవన శాఖ అధికారి రచన ఆయిల్ పామ్, కూరగాయల సాగు గురించి రైతులకు వివరించడం జరిగింది.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గంగా మల్లు, ఏ ఈ ఇంద్రయ్య , వెంకటాయపల్లి సర్పంచ్ హరీష్ గౌడ్ రైతులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు

### జిల్లా ఎస్పీ వినీత్



నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి24 (జనం సాక్షి):పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు. పోలీసులు పరీక్ష కేంద్రం వద్ద అప్రమత్తంగా ఉండాలి,ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా మొత్తం15 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వినీత్ తెలిపారు.ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం12.00 గంటల వరకు పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో, పరీక్ష కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో ఎలాంటి జిరాక్స్ సెంటర్లు తెరిచి ఉంచకూడదని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.యన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, సెంటర్ల వద్ద గుంపులుగా తిరగడం నిషేధమని స్పష్టం చేశారు.పరీక్ష కేంద్రంలో సెల్‌ఫోన్ వినియోగించరాదని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు తమ తమ పరిధిలోని ప్రతి పరీక్ష కేంద్రాన్ని ప్రత్యేకంగా సందర్శించి, బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్ష కేంద్రాల వద్ద పరీక్షలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్ష సమయాల్లో కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సిబ్బంది ఎగ్జామ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు విధులు నిర్వర్తించాలని, ప్రశ్నాపత్రాలు పోలీస్ స్టేషన్ నుండి పరీక్ష కేంద్రాలకు మరియు పరీక్ష అనంతరం పోస్ట్ ఆఫీస్ కు తరలించే వరకు ఎస్కార్ట్ ఏర్పాటు చేసి భద్రత కల్పించాలని తెలిపారు.పరీక్ష కేంద్రాల లోపల ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరాదని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## అక్రమ మద్యం పట్టివేత



కృష్ణ, ఫిబ్రవరి 24 (జనం సాక్షి ):కృష్ణ మండలం గుడేబల్లూర్ శివారులోని సరిహద్దు చెక్ పోస్ట్ లో మంగళవారం అక్రమంగా గోవా మద్యం తరలిస్తుండగా వాహనాల తనిఖీలో ఎన్ డీపీ 9 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసి కేసు నమోదు చేసినట్లు డి శంకర్ నాయక్ ఎస్ఐ, ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం సీఐ శ్రావణ్ కుమార్ కుమార్ తెలిపారు.ఈ తనిఖీలో ఏ హర్ష వర్ధన్ గౌడ్ కానిస్టేబుల్, కే శ్రీనివాసులు, ట్రైనింగ్ శిక్షణా ఎక్సైజ్ ఎస్సై లు, పాల్గొన్నారు.

## రాజశేఖర్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే విజయుడు

అల్లంపూర్ ఫిబ్రవరి 24 (జనం సాక్షి) కర్నూల్ జిల్లా కేంద్రంలోని విశ్వభారతి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం తనగల గ్రామానికి చెందిన రాజశేఖర్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మంగళవారం వెళ్లి పరామర్శించి వైద్యులకు పలు సూచనలు చేశారు అనంతరం డాక్టర్లకు మెరుగైన వైద్యం అందించాలని సూచిం చారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## కృష్ణ మండలానికి 7 మంది ఎక్సైజ్ ట్రైనీ ఎస్సైలు నియామకం



కృష్ణ, ఫిబ్రవరి 24 (జనం సాక్షి ):నారాయణపేట జిల్లా కృష్ణ మండలం పరిధిలోని 7 గురు శిక్షణ ట్రైనీ ఎక్సైజ్ ఎస్సైలు నియమించారు.హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాలు మేరకు ఏడుగురు నూతన ట్రైనర్స్ సోమవారం నుండి శనివారం వరకు విధులు నిర్వహిస్తున్నట్లు సి ఐ.శ్రావణ్ కుమార్ తెలిపారు. కృష్ణ మండలం గుడేబల్లూర్ శివారులోని చెక్ పోస్ట్ బార్డర్, ఎం శ్యాంసుందర్ రెడ్డి, ఎస్ కేదారేశ్వర రెడ్డి, జి సతీష్, జి రాజశేఖర్ రెడ్డి, బి సతీష్, కంబ్లే నేహా, 2015 గ్రూప్ 2 ద్వారా ఎక్సైజ్ ఎస్సై గా ద్వారా ఎన్నికయ్యారు. ట్రైన్ ఎస్సైలు శిక్షణలో భాగంగా కృష్ణా చెక్ పోస్ట్ సందు వారం రోజులుగా శిక్షణ ఇవ్వడం జరిగిందని సీఐ తెలిపారు. ఎగ్జామ్లో రాసి ఇప్పుడు ఒకవారం విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఉన్న సిఐ శ్రావణ్ కుమార్, ఎస్సై డి శంకర్ నాయక్, కానిస్టేబుల్ ఎ హర్ష వర్ధన్ గౌడ్ ,కే శ్రీనివాసులు, కానిస్టేబుల్ పలు సూచనలు అందించారు.

# పట్టుదలే ఉన్నత శిఖరాలకు చేరువ

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి**



ప్రముఖ సినీ గాయకులు కొమండూరి రామాచారి కృషి విజ్ఞాన్ సంస్థ ప్రతిభ పురస్కారాలు అందజేత

శివ్వంపేట ఫిబ్రవరి 24 జనంసాక్షి : సెల్ ఫోనులతో సమాజానికి పెను ప్రమాదం పొంచి ఉందని, తల్లిదండ్రులు వారి బాధ్యత నుంచి తప్పించుకోవద్దని, చదువు కోవాలనే తపన ఉంటేనే, విద్యార్థులు వారి యొక్క లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను చేరుకుంటారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, సంగీత విద్వంసులు, ప్రముఖ సినీ గాయకులు కొమండూరి రామాచారి లు పేర్కొన్నారు. కృషి విజ్ఞాన్ గ్రామీణాభివృద్ధి సంస్థ చైర్మన్ లక్ష్మీకాంతారావు ఆధ్వర్యంలో గత సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డితో కలిసి దాత వెలిచాల సుధాకర్ రావు, రామారావుల సహకారంతో రాజిరెడ్డి, రామాచారిల చేతులమీదుగా మంగళవారం అవార్డులు అందజేశారు.



ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాజిరెడ్డి, రామాచారి లు మాట్లాడుతూ మానకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, తల్లిదండ్రులను ఎన్నటికీ మరచిపోవొద్దని, గురువుల మాటలు వింటే గొప్పవారమవుతామని వారు సూచించారు. చదువుతో పాటు కలలు కూడా ఉండాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల కలిగి ఉంటారని, జ్ఞానం, విజ్ఞానం కలిగి ఉంటేనే భవితకు బాటలు పడతాయన్నారు. పట్టుదలతో చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలనీ, ఇంతటి సామాజిక కార్యక్రమాలను చేపడుతున్న కృషి సంస్థ చైర్మన్ లక్ష్మీకాంతారావును అభినందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అంతకు ముందు విద్యార్థులు చేపట్టిన కూచిపూడి నృత్యా ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చనాయక్, సర్పంచ్ మౌనిక మురళీ, ఉప సర్పంచ్ భవన్నగారి శ్రీనివాస్, శభాష్ పల్లి సర్పంచ్ అయ్యగారి యాదగిరి, నాయకులు పులిమామిడి నవీన్ గుప్త, నోవార్టీస్ సంస్థ చైర్మన్ తాటి శ్రీనివాస్, బాలానగర్ ఎలైట్ చైర్మన్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్ రెడ్డి, మొగుడంపల్లి ఆనంద్ గుప్త, ఎమ్‌ఎం శ్రీనివాస్, జీఎంఆర్ శ్రీనివాస్ లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ గ్రామానికి ఆ రోడ్డుతో వెలుగు



వెల్దుర్తి ఫిబ్రవరి 24 జనం సాక్షి మాసాయిపేట మండలం ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్డుపనులు పూర్తయ్యాయి గ్రామానికి గతంలో ఉన్న రోడ్డు పూర్తిగా అధ్వానంగా ఉండడంతో పంచాయతీరాజ్ శాఖ నుండి సుమారు కోటి 83 లక్షల రూపాయల నిధులతో రెండు సుమారు రెండు కిలోమీటర్ల మేరా తారు రోడ్డు పనులను కాంట్రాక్టర్ పూర్తి చేశారు. గతంలో ఈ రోడ్డు పనులు చేయాలని గ్రామస ఎన్నికలను సైతం బహిష్కరించడంతో అప్పటి ఎమ్మెల్యే మదన్ రెడ్డి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడంతో గ్రామ ప్రజలు ఎన్నికల్లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రస్తుతం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ రోడ్డు పనులు పూర్తి కావడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# రోడ్డుకు ఇరువైపులా నాసిరకం టైల్స్

**నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు**

**కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్**



చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 24 : చేర్యాల పట్టణంలో జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న కాలువాపై వేస్తున్న టైల్స్ నాసిరకంగా ఉండడంతో వేసిన వెంటనే పగుళ్లు ఏర్పాడుతున్నాయని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి అభివృద్ధి పనులకు ప్రభుత్వం కోట్లు పెట్టి వెచ్చించి అభివృద్ధి చేస్తుంటే కాంట్రాక్టర్ మాత్రం అందుకు విరుద్ధంగా తక్కువ ధర కలిగిన నాసిరకపు టైల్స్ వేసి తూతూ మంత్రంగా చేతులు దులుపుకుంటున్నాడు. ఈ విషయమై ఉన్నతాధికారుల స్పందించి కాంట్రాక్టర్ పై వెంటనే చర్యలు తీసుకుని ఎక్కువ రోజులు ఉండే విధంగా నాణ్యత ప్రమాణాలు పాటించి నాణ్యత కలిగిన టైల్స్ వేయించాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పసిపాప మృతికి కారకులైన వారిని వెంటనే శిక్షించాలి

**మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్**



మెదక్, ఫిబ్రవరి 24 (జనం సాక్షి): కుల వివక్షతో నిరుపేద రజక కుటుంబంపై దాడి చేసి పసి పాప మృతికి కారకులైన అగ్రవర్ణ రెడ్డిల పైన బి.ఎన్.ఎస్ 316, బిఎన్ఎస్316(3) జువెనైల్ జస్టిస్ యాక్ట్ 75 ప్రకారం కేసులు నమోదు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నోముల శ్రీకాంత్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పసి పాప మృతికి కారణమైన వారి అందరి పైన కేసులు నమోదు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



## పంట మార్పిడి అవశ్యం

**వ్యవసాయ శాస్త్రవేత్త ప్రతాప్ రెడ్డి**

శివ్వంపేట ఫిబ్రవరి 24 జనంసాక్షి : పెట్టిన పంటలను పదేపదే అవే పంటలను సాగు చేయడం ద్వారా భూమి సారం దెబ్బతింటుందని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన శివంపేట రైతు వేదికలో వ్యవసాయ శాఖ, ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) ల ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు ప్రకృతి వ్యవసాయం అలాగే వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలుకువలు, విత్తనాల గురించి ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పంటలలో రైతులు సరైన యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు. నేలలో సేంద్రియ కర్బనం, దానిని ఎలా పెంచుకోవాలో వివరించారు. రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలు, యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గూర్చి ఆయన రైతులకు తెలియజేశారు. భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగం రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లావణ్య ,ఏ ఈఓలు వినీత, మౌనిక, రవి, వందన రైతులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేర్యాల నూతన ఎస్సైని కలిసిన సీపీఐ నాయకులు

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 24 : చేర్యాల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అపూర్వ రెడ్డిని సీపీఐ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. శాంతి భద్రతల విషయంలో ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. పార్టీలకతీతంగా న్యాయబద్ధంగా పనిచేయాలని ఎస్ఐ కి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, జిల్లా నాయకులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, వలబోజు నర్సింహా చారి, గూడెపు సుదర్శన్, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, గూడెపు సంతోష, ఈరి సత్తవ్వ, బింగి పోషయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ప్రేరణ విజయానికి తొలి అడుగు

వెల్దుర్తి ఫిబ్రవరి 24 జనం సాక్షి జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ మరియు గురువులం గురుకులం ఆధ్వర్యంలో మాసాయిపేట, కొప్పులపల్లి, పోతాన్ పల్లి పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థుల కోసం "ప్రేరణ -- విజయానికి తొలి అడుగు" కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాసాయిపేటలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాసాయిపేట మండల విద్యాధికారి శ్రీ మధుసూదన్ గారు మాట్లాడుతూ విద్య అనేది ఉద్యోగం కోసమే అనేది తప్పు అని, విద్య అనేది జ్ఞాన సముపార్జన కోసమని, ఆయన అన్నారుఆదిమ కాలం నుండి ఈ ఆధునిక యుగం వరకు వచ్చిన మార్పులన్నీ విద్య వల్లనే కావున ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని పదవ తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించి జిల్లాలోని మాసాయిపేట మండలం కు మంచి పేరు తేవాలని కోరడం జరిగింది. జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పాఠశాల సమయం అత్యుత్తమ దశ అని, ఎందుకంటే వారు కొత్త స్నేహితులను ఏర్పరుచుకుంటారు మరియు కొత్త విషయాలను నేర్చుకుంటారు, అదే సమయంలో వారి కెరీర్‌కు బలమైన పునాదిని నిర్మించుకుంటారని. కెరీర్



నిర్మాణం వైపు మొదటి అడుగు 10వ తరగతి బోర్డు పరీక్షలకు హాజరు కావడం అని తెలుపుతూ పదవ తరగతి పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని వారన్నారు.

## గొల్లపల్లి ఘటనపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి దిగ్భ్రాంతి

జడ్చర్ల, ఫిబ్రవరి 24 (జనంసాక్షి): జడ్చర్ల మండలం గొల్లపల్లి గ్రామంలోని చెరువులో ఆదివారం సాయంత్రం గ్రామానికి చెందిన దుబ్బ నవీన్ (30), ఎడ్ల యాదగిరి (24) ప్రమాదవశాత్తు గల్లంతవ్వడం పట్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మంగళవారం వరకు వారి ఆచూకీ లభించకపోవడం పట్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్పందించిన ఎమ్మెల్యే జిల్లా ఎస్పీ జానకితో ఫోన్ ద్వారా మాట్లాడి గాలింపు చర్యల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. గల్లంతైన యువకుల కోసం అన్వేషణను మరింత వేగవంతం చేయాలని, ఇందుకోసం తక్షణమే నైపుణ్యం కలిగిన గజ ఈతగాళ్లను రంగంలోకి దించాలని, అవసరమైన సిబ్బంది, అత్యాధునిక పరికరాలతో నిరంతరాయంగా గాలింపు చర్యలు కొనసాగించి, మృతదేహాలు త్వరగా లభించేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ దుర్ఘటనతో విషాదంలో మునిగిపోయిన యువకుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం తరఫున, వ్యక్తిగతంగా తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని వారికి కొండంత భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలకు అవసరమైన ప్రతి సహాయం అందేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## కల్వకుర్తిలో న్యాయవాదుల రిలే నిరాహార దీక్ష




కల్వకుర్తిరూరల్,ఫిబ్రవరి 24,(జనంసాక్షి):- నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకురావాలని కోరుతూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో మంగళవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలో భారత్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి,న్యాయవాదులు చిందం కృష్ణయ్య,ప్రశాంత్, జంగయ్య,శ్రీను,తదితరులు కూర్చున్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే న్యాయవాదుల రక్షణ బిల్లు ప్రవేశపెట్టిఆమోదం తెలపాలని వారు డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ పుస్తకాల పంపిణీ

మల్దకల్ ఫిబ్రవరి 24 (జనంసాక్షి)స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మై విలేజ్ స్కూల్ 5మంత్ర లెర్నింగ్ అకాడమీ ఆధ్వర్యంలో రూపొందించిన డిజిటల్ కంటెంట్ పుస్తకాలను పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాధికారి జి సురేష్ పంపిణీ చేశారు. ఈ పుస్తకాలు విషయ అవగాహన కొరకు, క్యూఆర్ కోడ్ లతో కూడిన వీడియో కంటెంట్ లతో రూపొందించబడినవని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో భాగంగా ప్రతి విద్యార్థికి గణితం,భౌతిక రసాయన, జీవశాస్త్రము, సాంఘిక శాస్త్రము లకు సంబంధించిన డిజిటల్ పుస్తకాలు అందజేశారు. ఉపాధ్యాయులు,పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.



## పోలీసులపై హత్యానేరం కేసులు నమోదు చేయాలి : సిపిఎం




గద్వాల టౌన్ ఫిబ్రవరి 24 జనంసాక్షి
నాగర్ కర్నూల్ జిల్లాలో రజక చిన్నారి మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోకుండా,బాధితులను వేధిస్తున్న పోలీసులపై హత్యానేరం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం గద్వాల పట్టణంలోని పాత బస్టాండ్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలోని కుమ్మెర జాతరలో దైవ దర్శనం కోసం వెళ్ళిన రజక మహిళను అడ్డుకొని అసభ్య పదజాలం తో దూషించడమే కాకుండా 2 నెలల చిన్నారిని అత్యంత కిరాతంగా చంపిన పెత్తందారులకు పోలీసులు వత్తాసు పలకడం ఏమిటని ప్రశ్నించారు. దేవాలయ శాఖ అనుమతి లేకుండా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న పెత్తందారులను ప్రశ్నించిన పాపానికి పాల్పడ్డ ఈ ఘాతకానికి కారకులైన పెత్తందారులను శిక్షించాల్సిందేనని డిమాండ్ చేశారు..అగ్రకుల పెత్తందారులకు వత్తాస పలికిన ఎస్సై, సీఐ ల పై హత్యా నేరం కింద కేసు నమోదు చేసి,విధుల నుండి తొలగించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ,నాయకులు తిరుపతన్న,రామక్రిష్ణ,రంగన్న, రామాంజనేయులు,సూర్య,విష్ణు, వీరేష్,బాబన్న,తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేర్ సంత స్థలం పేరిట అవినీతి

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



పెబ్బేరు ఫిబ్రవరి 24 (జనం సాక్షి)
గత మూడు దశాబ్దాలుగా న్యాయస్థానంలో పెబ్బేర్ సంత స్థలవివాదం సర్వే నంబర్ 392 భూ యజమానులకు,దేవాదాయ శాఖ కు మధ్య కొనసాగుతున్నదని మాది వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు మంగళవారం పెబ్బేరు పురపాలక పరిధిలో మాజీ సర్పంచ్ గోపాల్ స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలుమార్లు భుయజమానులకు వరుసగా 2003,2007,2022 అనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగిందని పత్రికా సమావేశంలో నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇట్టి విషయములో న్యాయస్థానాన్ని అతిక్రమించి రాజకీయ లబ్దికోసం ఎన్నికల సమయములో 30ఎకరాల 19గుంటలు మొత్తం ప్రభుత్వానిదేనని ఇందులో నేను కబ్జా చేయడానికి కుట్ర చేస్తున్నాను అని నీచమైన,నిరదారణమైన ఆరోపణలు చేసి ఒక్కటంటే ఒక్క నెలలో సంత స్థలం మొత్తం ప్రభుత్వపరం చేసుకుంటామని బీరాలు పలికిన నాయకులు మూడేండ్లు గడుస్తున్నా నేటికి మాట నిలబెట్టుకోకుండా పోవడమే కాకుండా నేడు భూసేకరణ పేరిట భారీ దోపిడికి కుట్ర చేయడం సిగ్గుచేటైన విషయం అని నిరంజన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ సమావేశములో వనం.రాములు,దిలీప్ రెడ్డి, కర్రెస్వామి, కౌన్సిలర్స్ సౌజన్య మన్యం,పెద్దింటి.వెంకటేష్, ఎం.రాజశేఖర్, విశ్వరూపం, ఎద్దుల.సాయి,గోపి,సహదేవుడు,శేఖర్ గౌడ్,వడ్డే.రమేష్, రామకృష్ణ, శంభు.రాము, రాములు,భారతి,మాధవ్ రెడ్డి,నరేష్,మొగిలన్న, అంజి, రాములు,పరమేశ్, అఖిల్,గిరి, వసంత్,సురేష్,శ్రీను,సోహెల్,మూర్తి,వేణు,ఉదయ్ పవన్,నరేందర్ మరికొంట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగస్తులకు, పెన్షనర్ లకు ఆరోగ్య పథకాన్ని ప్రవేశ పెట్టిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు



**హర్షం వ్యక్తం చేసిన నాగర్ కర్నూల్ జిల్లా టీఎన్జీవో సంఘం**

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):
రాష్ట్ర ప్రభుత్వం నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు కేబినెట్ మంత్రివర్గము రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కొరకు అమలు చేయనున్న ఉద్యోగుల ఆరోగ్య పథకం చేపట్టడం మరియు ఉద్యోగులకు కోటి బీమా సదుపాయం కల్పించడం లాంటి, వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల జీతాలను 010 పద్దు ద్వారా చెల్లిస్తూ ప్రత్యేక డైరెక్టరేట్ ను మంజూరు చేయడంలాంటి ఉద్యోగ అనుకూల విధానాలను ప్రవేశ పెట్టినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని నాగర్ కర్నూల్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు మరియు ఉద్యోగ జేఏసీ చైర్మన్ బావండ్ల వెంకటేష్, జిల్లా కార్యదర్శి ఎండి షర్ఫుద్దీన్ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఉద్యోగ వర్గానికి ఆరోగ్య పథకాన్ని అమలు చేయడం కోసం తీసుకున్న నిర్ణయం వలన దీర్ఘకాలంగా ఆరోగ్యపరంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూ సరైన వైద్యసేవలు అందక, ఆర్థిక భారంగా మారిన వైద్య ఖర్చులను తొలగిస్తూ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల కొరకు ఆరోగ్య పథకాన్ని చేపట్టడం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా హర్షంవ్యక్తం చేశారు. ఇంకా రాబోయే రోజుల్లో 51శాతం ఫిట్మెంట్ తో 2023 జులై ఒకటో తేదీ నుండి నుండి అమలు అయ్యేలా పిఆర్సి, పెండింగ్ డి.ఏ.ల మంజూరు, పెండింగ్ లో ఉన్న అన్నిరకాల పెండింగ్ బిల్లుల బకాయిలు జమ లాంటి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిస్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా టీఎన్జీవో సంఘం పక్షాన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు వై.బాలరాజ్, పున్నారెడ్డి, రాజ్ కుమార్, రాములు, రెడ్డి రామ్, మధుసూదన్ రెడ్డి, సురేష్ కుమార్ కుమార్, కళ్యాణ్ కృష్ణారావు, చెన్నకేశవులు, యాదగిరి, కృష్ణయ్య, కొత్త బాలాజీ, అరుణ, శివరత్నమ్మ, లక్ష్మీ కుమారి, రాజవర్ధన్ రెడ్డి, సంఘ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం

కృష్ణ, ఫిబ్రవరి, 24 (జనం సాక్షి): గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యులు పాత్ర కీలకమని కృష్ణ ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం ఉంటుందని మంగళవారం కేంద్రాలలోని రైతు వేదికలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి పంచాయతీ పరిపాలన ప్రభుత్వ పథకాల అమలు విధానాలపై అవగాహన కల్పించడం శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అనే తెలిపారు. కార్యక్రమం శుక్రవారం ఈనెల 27 వరకు జరుగుతాయని చెప్పారు. శిక్షణలో గ్రామపంచాయతీ చట్టం గ్రామసభ నిర్వహణ అభివృద్ధి పనులు ప్రణాళికలు బడ్జెట్ వినియోగం శానిటైజేషన్, తాగునీటి, నిర్వహణ మంచి అంశాలపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. శుక్రవారం వరకు నిర్వహించినట్లు ఈ శిక్షణ కార్యక్రమాన్ని మండలంలోని వార్డు సభ్యులందరూ వినియోగించుకోవాలని సూచించారు. వార్డు సభ్యులకు పంచాయతీరాజ్ వ్యవస్థ కీలకమైన బాధ్యతలు కట్టబెట్టిందన్నారు. వార్డు లో సమస్యలు గుర్తించి పరిష్కరించడంలో



చురుగ్గా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరేలా కృషి చేయాలన్నారు. పంచాయతీరాజ్ చట్టం గ్రామసభల నిర్వహణ ఆర్థిక వ్యవహారాలు, అభివృద్ధి పథకాలు అమలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై వార్డు సభ్యులకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు . వార్డు సభ్యులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఫోటో గ్రఫీ వీడియో గ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఘన సన్మానం

మక్తల్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి)
ప్రొఫెషనల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్‌గా పనిచేస్తూ ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొంది ఉప సర్పంచ్ వార్డు సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన ఫోటోగ్రాఫర్లను మక్తల్ ప్రొఫెషనల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నెలవారి సమావేశంలో భాగంగా మక్తల్ పట్టణంలోని శ్రీ మోనేశ్వర స్వామి దేవాలయంలో అధ్యక్షులు బాలరాజ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యులుగా గెలుపొంది మక్తల్ మండలంలోని అనుగొండ గ్రామ ఉపసర్పంచ్ గా ఎన్నికైన నెంబర్ తిరుపతి, సంగంబండ గ్రామ ఉపసర్పంచ్ గా ఎన్నికైన సురేష్ తో పాటు గుర్లపల్లి వార్డు సభ్యుడుగా ఎంపికైన వెంకటేష్, పంచలింగాల వార్డు సభ్యుడుగా ఎన్నికైన ఆంజనేయులు లను శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు



మాట్లాడుతూ ఫోటో వీడియోగ్రఫీ ద్వారా సేవ చేస్తూ గ్రామాల్లో ప్రజల మద్దతుతో ప్రజాసేవ కోసం పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన ఫోటోగ్రాఫర్లు ప్రజలకు మెరుగైన సేవలు అందించి వారి మన్ననలు పొందాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సందర్భంగా వారు సూచించారు .ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వి. శ్రీనివాస్ ఆచారి, కె .పాపిరెడ్డి, ఆడెం రాఘవేందర్, అశోక్ రెడ్డి, రంకుల అశోక్, మైబు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**సీఎస్ నరసింహులు**

మల్దకల్ ఫిబ్రవరి 24 (జనంసాక్షి) మండల కేంద్రంలోనిప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నుండి జరిగే ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సీఎస్ నర్సింహులు,డిపార్ట్మెంటల్ అధికారి శేఖర్ తెలిపారు.బుధవారం నుండినుండి ఫస్ట్ ఇయర్ 159 విద్యార్థులు,గురువారం నుండి సెకండ్ ఇయర్ 65 విద్యార్థులు పరీక్ష రాస్తునట్లు తెలిపారు.విద్యార్థులు ఉదయం 8:30 గంటలకు పరీక్ష కేంద్రనికి చేరుకుని ప్రశాంతంగా రాయాలన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ఉన్నట్లు తెలిపారు.విద్యార్థులు సెల్ ఫోన్ లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు అన్నారు.విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా ఉండడానికి తేలిమన్స్ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.ఇప్పటికే విద్యార్థులు అందరూ హాల్ టికెట్స్ పంపిణీ పూర్తి చేయడం జరిగింది.



## నేటి నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలు

మక్తల్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి)
మక్తల్ పట్టణంలో బుధవారం వారం నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వ జూనియర్ కాలేజీ, మైనార్టీ గురుకుల కాలేజీ, స్కాలర్స్ ప్రైవేటు జూనియర్ కళాశాల మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పరీక్ష కేంద్రాల పరిసరాల్లో వ్యక్తులు గుమికూ డటం నిషిద్ధమని, కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలోని జిరాక్స్ సెంటర్లు పరీక్షలు కొనసాగే సమయంలో మార్చి18 వరకు ఉదయం 8:00 నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు మూసి ఉంచాలని మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరిక రాలను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిం చబోమని, విద్యార్థులు పరీక్ష సమయానికి అరగంట ముందే చేరుకోవాలని విద్యార్థులకు ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి సూచనలు చేశారు.

## పేదలకు సిఎంఆర్ఎఫ్ కొండంత భరోసా

**అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు**

అల్లంపూర్ ఫిబ్రవరి 24(జనం సాక్షి)
పేదలకు సీఎంఆర్ఎఫ్ (జవీ=ఫీ) కొండంత భరోసా ఇస్తుందని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. ఐజ మండల పరిధిలో.మంగళవారం మెడికొండ గ్రామానికి చెందిన రాఘవేంద్ర గౌడ్‌కు రూ.7 లక్షలు, పుష్పవతి గౌడ్‌కు రూ.5 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఆపదలో ఉన్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



## మాట నిలబెట్టుకున్న ఉప్పల క్యాంపు సర్పంచ్ రాణి కిరణ్ కుమార్

అల్లంపూర్ ఫిబ్రవరి 24(జనం సాక్షి)
జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం లో అయిజ మండలం ఉప్పల్ క్యాంపు గ్రామం లో సర్పంచ్ ఎన్నికల్లో బీసీ కాలనీకు త్రాగునీటి సమస్య ఉన్నది అని ,సర్పంచ్ ఎలక్షన్ లో మాట ఇచ్చాను కనుక త్రాగునీటి కష్టాలు తీరుస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. సోమవారం రాత్రి సర్పంచ్ ఎలక్షన్ లో గెలిచిన రెండు నెలల లోపే బోరు వేయించి త్రాగునీటి సమస్య తీర్చి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఉప్పలక్యాంప్ గ్రామ సర్పంచ్ రాణి కిరణ్ కుమార్...



## వైస్ చైర్మన్ మాల నర్సింహులుని సన్మానించిన అయిజ పట్టణ చిరు వ్యాపారస్తులు

గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ అయిజ మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం లిఅయిజ మున్సిపాలిటీ కి నూతన పదవి బాధ్యతలు చేపట్టిన వైస్ చైర్మన్ మాల నర్సింహులు గారికిలి శాలువా వేసి పూలమాలతో సత్కరించిన పాల్గొన్న వారిలో లిగంగాధర్ రెడ్డి , రోడ్డ శ్రీనివాస్ ,వడ్ల మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## నేడు నీటి సరఫరా ఉండదు

గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 24 (జనం సాక్షి)
గద్వాల జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా రేవులపల్లి, ధరూర్ మండలంలో నీటి శుద్ధి కర్మాగారం శుభ్రపరచడం జరుగుతున్నదనీ, ఈ నెల 25 వ తేదీన నీటి సరఫరా ఉండదని,ఆ తర్వాత యధావిధిగా నీటి సరఫరా చేయడం జరుగుతుందని మిషన్ భగీరథ గ్రిడ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. రవిచంద్ర కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుక అక్రమంగా డంప్ కన్నెత్తి చూడని అధికారులు ప్రభుత్వ ఆదేశాలు భేఖాతరు చిన్నంబావి ఫిబ్రవరి 24 జనం సాక్షి అక్రమ ఇసుక రవాణాకు ప్రభుత్వం కొరడా జులిపిస్తున్న క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధంగా ఉంది. అధికారుల అండను ఆసరాగా చేసుకుని అక్రమార్కులు నీటి వనరులను కొల్లగొడుతూ ఇసుక రవాణా చేపడుతున్నారు. వివరాల్లోకి వెళితే చిన్నంబావి మండలంలోని అమ్మాయిపల్లి గ్రామ పొలిమేర సమీపంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఇసుకని అక్రమంగా డంప్ చేశారు. గత కొన్ని రోజులుగా రాత్రిపూట గుర్తు తెలియని వ్యక్తులు డంప్ చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. స్థానికంగా దొరికే ఇసుకను ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. కొల్లాపూర్ -పెబ్బేర్ ప్రధాన రహదారి పక్కనే ఇసుక డంప్ ఉన్నప్పటికీ అధికారులు సైతం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# కుర్తి రావులచెరువులో చిరుత పులి సంచారం..?

మల్లకల్ ఫిబ్రవరి 24 (జనంసాక్షి)మండలం పరిధిలోనికుర్తిరావులచెరువు గ్రామంలో చిరుత పులి సంచరిస్తున్నదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం పటేల్ జనార్దన్ రెడ్డి అనే రైతు నిమ్మ,జామ తోటలలో చిరుత పులి సంచరించిన అడుగుజాడలు కనిపించాయని తాము ఉదయం వెళ్లి చూసినట్లు తెలిపారు.గ్రామం సమీపంలోనే వ్యవసాయ పొలాలు ఉండడంతో గ్రామస్తులు పొలంలోకి వెళ్లాలంటే జంకుతున్నారు. గత మూడు నాలుగు రోజులుగా మండలంలో చిన్న తండా,నేతివానిపల్లి ఆయా గ్రామాలలో సంచరిస్తున్నదని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.ప్రస్తుతం కేఆర్ చెరువు గ్రామ శివారులోని మొక్కజొన్న పంటలు ఎక్కువగా వేయడంతో చిరుత పులి సంచరించి ఉండవచ్చు అని గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.జిల్లా అటవీశాఖ అధికారులు స్పందించి గ్రామంలో పర్యటించి పులిజాడ తెలుసుకొని పులి నుండి ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు.అధికారులు నామమాత్రంగా వచ్చి ఇవి చిరుత పులి జాడలు కావని చెప్పి పోతున్నారు.దీనివల్ల గ్రామాలలో ప్రజల్లోని భయాందోళన నెలకొంది.



# ఎన్నికల్లో హామీ మేరకు ఆడబిడ్డ పెళ్లికి రూ. 10 వేల సాయం

**రాచూర్ గ్రామ సర్పంచ్ - గున్నేళ్ల శ్రీనివాస్**



వెల్దండ ఫిబ్రవరి 24 (జనంసాక్షి) : స్థానిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఓ గ్రామ సర్పంచ్ ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం అందజేశారు. మండల పరిధిలోని రాచూర్ సర్పంచ్ గున్నేళ్ల శ్రీనివాస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు. ఎన్నికలలో తనను గెలిపిస్తే ప్రతి ఆడబిడ్డ పెళ్లికి రూ. 10 వేలు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. చిన్న మాట ప్రకారం మంగళవారం రైతు మహేశ్వర్ గౌడ్ కూతురు రౌతు శిరీష పెళ్లికి రూ. 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రాధా కిషన్ గౌడ్, నాగేశ్వర్, కృష్ణ బాయి, రాజేందర్, శ్రావణ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక దంపులపై చర్యలు తీసుకోవాలి

**బిఆర్ఎస్ నాయకుల డిమాండ్**



కృష్ణ, ఫిబ్రవరి 24 (జనం సాక్షి ):కృష్ణ మండలంలో జరుగుతున్న అక్రమ ఇసుక డంప్ ల విషయంలో అధికారులు చర్యలు తీసుకోవాలని బి ఆర్ ఎస్ నాయకులు అధికారులను డిమాండ్ చేశారు.పట్టపగలు అధికారుల కనుసన్నలలో కృష్ణ మండలం గురుజాల గ్రామ శివారులో సిద్ధ లింగేశ్వర మఠం దగ్గర మంగళవారం ఇసుకను డంపు చేస్తున్నారని తెలిపారు. అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని బిఆర్ ఎస్ నాయకులు నాయకులు తెలిపారు. ఈ విషయంలో అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# చెట్ల సాగు విధానాన్ని రైతులు అవలంభించాలి

**జోమాటో ఆలిండియా మేనేజర్ వత్సల్**



అచ్చంపేట, ఫిబ్రవరి24 జనం సాక్షి: పర్యావరణ పరిరక్షణ కు పంటలతో చెట్ల ను సాగు చేసే కార్యక్రమాన్ని రైతుల కోసం రూపొందించినట్లు జోమాటో ఆలిండియా మేనేజర్ వత్సల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బొమ్మనపల్లి రైతు వేదికలో రైతులకు అగ్రో ఫారెస్ట్రీ పథకంపై అవగాహన కార్యక్రమానికి ఆయన కోనేరు స్వచ్ఛంద సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ సలీ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఢిల్లీ కేంద్రంగా తమ సంస్థ రైతులు సాగు చేసే పంట్లతోటలు . కలపమొక్కల కోసం నలభై ఏళ్ళుగా పనిచేయాలనే లక్ష్యంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా కాలుష్య నివారణకు పంజాబ్, ఉత్తర ప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర లలో రాష్ట్రానికి 10లక్షల మొక్కలు 5వేల మంది రైతులకు అందించామని ప్రస్తుతం తెలంగాణ లో అందించేందుకు చర్యలు తీసుకుం టున్నామన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా నాగర్కర్నూల్, తెల్కపల్లి, లింగాల, బల్మూర్,ఉప్పునూంతల, అచ్చంపేట మండలాల్లో గ్రామాలను ఎంపి క చేసి సంప్రదాయ పంటలకు భిన్నంగా పండ్ల తోటలు మామిడి, జామ, నిమ్మ,కొబ్బరి, కలప మహాగని, ఎర్రచందనం టేకును రైతుకు కేవలం రూ. 5.10 వ్యయం తో అందించుటకు సర్వే పనులను ప్రారంభించామన్నారు. తెలంగాణలో జోమాటో సంస్థ కోనేరు స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ప్రాజెక్టును చేపట్టనున్నాయన్నా రు. కోనేరు సంస్థ ఎండి మహమ్మద్ సలీం మాట్లాడుతూ వ్యవసాయభూముల్లో అటవీ మొక్కలను నాటి వాణిజ్యపంటగా రైతు ఆధాయాన్ని పెంపుకు తోడ్పాటును అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జోమాటో సీనియర్ మేనేజర్ గంగాధర్. నాగర్ కర్నూల్ జిల్లా ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ ఆవుల మొగులాల్, సర్పంచ్ లక్ష్మీధర్యా నాయక్, ఏఈవో ప్రియా, బొమ్మనపల్లి, సింగారం గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## భారీగా విదేశీ మద్యం లభ్యం

మద్యాన్ని, నిందితులను చూపుతూ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ మండలం కాగజ్ మద్దూర్ గ్రామ శివారులోని మరిడి బయో మెడికల్ పరిశ్రమ ప్రాంగణంలో ఉన్న గదులలో ఈ విదేశీ మద్యం నిల్వ ఉన్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు నర్సాపూర్ ఎక్సైజ్ సీఐ గులాం ముస్తఫా, మెదక్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఆధ్వర్యంలో దాడులు చేపట్టారని తెలిపారు. ఈ దాడుల్లో భాగంగా పరిశ్రమలోని గదుల్లో తనిఖీలు చేయగా ఈ విదేశీ మద్యం బయటపడిందని తెలిపారు. ఈ మద్యాన్ని ధ్వంసం చేయమని ఈ పరిశ్రమకు పంపారని అయితే ఇక్కడి వర్కర్లు ధ్వంసం చేయకుండా వారి గదుల్లో నిల్వ ఉంచారన్న అనుమానాన్ని ఎక్సైజ్ అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో లభ్యమైన 783 విదేశీ మద్యం బాటిళ్లు ఉండగా వీటి విలువ సుమారు 40 లక్షలు ఉంటుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన బాటిళ్లను నిలువ ఉంచుకున్న నలుగురు వ్యక్తులు అభయ్ కుమార్, షేక్ నాగుల్ మీరా, కుమార్ సాయి, రాజేష్ లను అదుపులోకి తీసుకున్నట్లు వారు తెలిపారు. వారిని విచారించగా హైదరాబాదులోని సనత్ నగర్ నుంచి వచ్చినట్లు తెలిపారని అన్నారు. వారి వద్ద నుంచి ఈ బాటిల్లకు సంబంధించిన పత్రాలను, మద్యం బాటిళ్ల ను స్వాధీనపరచుకున్నట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆ పరిశ్రమపై ఎలాంటి చర్యలు తీసుకుంటారన్న ప్రశ్నకు అధికారులు జవాబు ఇస్తూ పూర్తి విచారణ జరిపిన తర్వాత ఆ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలా మద్యం ఎక్కడ నుంచి వచ్చింది అన్న సమాచారాన్ని రాబట్టవలసి ఉందని తెలిపారు. విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని వారు విలేకరులకు వెల్లడించారు. ఈ దాడుల్లో నర్సాపూర్ ఎక్సైజ్ సీఐ గులాం ముస్తఫా, మెదక్ ఎన్ ఫోర్స్ మెంట్ ఈ ఐ చంద్రశేఖర్, ఎక్సైజ్ ఎస్సైలు రాఘవేందర్ రావు, అజీజ్, అరుణ సిబ్బంది బి యాదయ్య ఎండి అబీబ్ హుస్సేన్, విట్టల్, కిరణ్, ప్రభాకర్ ,రాజశేఖర్, సతీష్ మోహన్, రామారావు నాయక్ పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారంలో లైసెన్స్డ్ సర్వేయర్ల పాత్ర కీలకం

ప్రజల భూ సమస్యల పరిష్కారంలో సర్వేయర్లు నిష్పాక్షికంగా, పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. భూ వివాదాల పరిష్కారంలో ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పనిచేయాలని ఆదేశించారు.మండల స్థాయిలో సర్వేయర్లకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. భూ సర్వే ప్రక్రియల్లో ఎటువంటి అక్రమాలు, నిర్లక్ష్యాలకు తావులేదని, అలాంటివి చోటు చేసుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.లైసెన్స్డ్ సర్వేయర్లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ భూ సంబంధిత సమస్యలను వేగవంతంగా పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు.
ఈ కార్యక్రమంలో సర్వే శాఖ ఏ డి శ్రీనివాస్, ఇతర సర్వే శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చెయ్యాలి

**- కలెక్టరేట్ ఏవో భూపాల్**




గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 24 (జనం సాక్షి);
గ్రామ స్థాయిలో మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేసి దరఖాస్తులను వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ ఏవో భూపాల్ అధికారులను ఆదేశించారు.
మంగళవారం ఐడీఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, జీపీవోలకు మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీసేవ కేంద్రాల్లో స్వీకరించే దరఖాస్తులను వేగవంతంగా,పారదర్శకంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్‌ను అధికారులు సమర్థవంతంగా వినియోగించాలన్నారు.
దరఖాస్తుదారుల నివాసానికి వెళ్లి క్షేత్రస్థాయిలో వివరాలను యాప్‌లో నమోదు చేసి,జియో-ట్యాగ్‌తో లైవ్ ఫోటోలు అప్‌లోడ్ చేయడం ద్వారా నకిలీ దరఖాస్తులకు అడ్డుకట్ట వేయవచ్చని పేర్కొన్నారు.యాప్ ద్వారా నమోదు చేసిన సమాచారం నేరుగా మీసేవ పోర్టల్‌కు అనుసంధానమై తక్షణమే అప్‌డేట్ అవుతుందని వివరించారు. సమర్పించిన దరఖాస్తులు డిప్యూటీ తహసీల్దార్ల స్థాయిలో పరిశీలనకు వెళ్లి,అక్కడ దరఖాస్తుల వివరాలు,పత్రాలను వెరిఫికేషన్ చేసి తుది ఆమోదం లేదా తిరస్కరణ నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.ముఖ్యంగా ఆదాయ,నివాస, కుల,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ధృవపత్రాలు వంటి సేవల దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం పొందేలా ఈ విధానం దోహదపడుతుందని తెలిపారు.
పూర్తిగా డిజిటల్ విధానంలో పరిశీలన నిర్వహించడం వల్ల సేవలు త్వరితగతిన పూర్తవుతూ, పారదర్శకత పెరిగి ప్రజలకు సమయపాలనతో కూడిన మెరుగైన సేవలు అందుతాయని వివరించారు.
ఈ శిక్షణలో భాగంగా యాప్ డౌన్‌లోడ్ విధానం,లాగిన్ ప్రక్రియ, ఫీల్డ్ వెరిఫికేషన్ నమోదు,ఫోటో అప్‌లోడ్,రిపోర్ట్ సమర్పణ తదితర అంశాలపై పిపిటి ద్వారా అవగాహన కల్పించారు. అధికారుల సందేహాలకు వివరణాత్మక సమాధానాలు అందించి,యాప్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివ,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు,గ్రామ పరిపాలన అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్, కౌన్సిలర్లుకు సన్మానం



డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి జహీరాబాద్,ఫిబ్రవరి24(జనం సాక్షి): పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి నివాసంలో సోమవారం నూతనంగా ఎన్నికైన జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లుకు శాలువాతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణాన్ని అభివృద్ది పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యూనుస్,వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి,కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి,జాఫర్,అరుణ్ కుమార్, జమిలుద్దిన్,జావిద్,జహంగీర్,అక్రం,నిజాం, అక్కాన్, ఖదీర్ మరియు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి,సీనియర్ నాయకులు శక్తవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,నర్సింహా యాదవ్,బర్కత్,ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

# మా సారు మాకే కావాలంటూ పాఠశాల ఎదుట విద్యార్థుల ధర్నా

**- ఉపాధ్యాయుల వ్యవహార శైలిపై విద్యాశాఖ సీరియస్ - ముగ్గురు ఉపాధ్యాయులకు డిప్యూటేషన్..!**



చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 24 : చేర్యాల మండలంలోని ఆకునూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయుల మధ్య వచ్చిన దుష్ప్రవర్తన ఆరోపణలు ఒకరిపై ఒకరు ఆరోపించుకోవడంతో ఈ వివాదం డిప్యూటేషన్ కు దారి తీసింది. ఈ సంఘటనపై ఇంటలిజెన్స్, విద్యాశాఖ జిల్లా అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆరా తీసి హిందీ పండిత్ ఉపాధ్యాయుడు మహమ్మద్ సాజిద్ పాషా ను దానంపల్లి జెడ్పీ పాఠశాలకు డిప్యూటేషన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉపాధ్యాయుడు పాషా ను ఆకునూరులోనే కొనసాగించాలంటూ మా సారు మాకే కావాలని మంగళవారం పాఠశాల ముందు విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. వెంటనే చేర్యాల ఎస్సై అపూర్వరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని విద్యార్థులకు సర్ది చెప్పడంతో ఆందోళన విరమించారు. గత కొంత కాలంగా పీఈటీ కవిత, హిందీ పండిత్ ఉపాధ్యాయులు సాజిద్ పాషా విద్యార్థుల క్రీడల విషయంలో వచ్చిన వివాదం చిలికి చిలికి గాలి వానలా మారింది. ఈ పాఠశాలలో హిందీ పండితుడిగా పనిచేసే మహమ్మద్ సాజిద్ పాషా కరాటే రాష్ట్ర ముఖ్య శిక్షకులుగా ఆకునూరు గ్రామ విద్యార్థులకు ఆది, గురువారాల్లో ఉదయం పూట కరాటే శిక్షణ ఇస్తున్నాడు. ఇదిలా ఉంటే ఇదే పాఠశాలలో పీఈటీగా విధులు నిర్వహిస్తున్న కవిత యోగ, వాలీబాల్ క్రీడల్లో విద్యార్థులకు ఆటలు ఆడిపిస్తున్నారు. వీరి పోటాపోటీగా క్రీడల మధ్య ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కక్షలకు దిగడంతో ఈ విషయమై గత కొన్నాళ్ల క్రితం సర్పంచ్, పేరెంట్స్ కమిటీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కలిసి పాఠశాల విషయంలో రాద్ధాంతం చేయొద్దని ఎవరి విధులు వారు నిర్వహించుకోవాలని హెచ్చరించి చెప్పారు. అయినప్పటికీ కరాటే, యోగ విద్యార్థులు రెండు వర్గాలుగా విడిపోయి ఉపాధ్యాయులు విద్యార్థులు మధ్య వర్గ పోరు బహిర్గతం కావడంతో ఇంటలిజెన్స్ ఆధారంగా సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆరా తీసి ప్రధానోపాధ్యాయుని వాంగ్మూలం ప్రకారం విచారణ చేపట్టి హిందీ ఉపాధ్యాయులు సాజిద్ పాషాను దానంపల్లి జెడ్పీ పాఠశాలకు డిప్యూటేషన్ పై పంపిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై ఆగ్రహించిన విద్యార్థులు మా సార్ మాకే కావాలంటూ పాఠశాల ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ విషయమై జిల్లా, మండల విద్యా శాఖ అధికారులతో పాటు ప్రధానోపాధ్యాయులు మంగళవారం కలెక్టర్ ను కలిసి మిగతా ఇద్దరు ఉపాధ్యాయులను కూడా డిప్యూటేషన్ పై ఇతర పాఠశాలలకు పంపించాలని కోరినట్లు సమాచారం తెలిసింది.

# రేగోడ్ కేజీబీవీ ప్రిన్సిపాల్‌పై చర్యలేవీ..?

**విద్యార్థినిల పట్ల ఇంత నిర్లక్ష్యం ఎందుకు..**

**ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలంటూ సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి సర్దార్ డిమాండ్**






మెదక్ జిల్లా బ్యూరో / రేగోడు, ఫిబ్రవరి 24( జనం సాక్షి): మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన రేగోడు లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గత 20వ తేదీన శుక్రవారం మధ్యాహ్నం పదో తరగతి ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ టీం సభ్యులు నలుగురితో పాటు విద్యార్థినీలు భోజనం చేశారు. వెరిఫికేషన్ టీం సభ్యులైనటువంటి రాజు, వెంకటయ్యలతో పాటు దాదాపుగా 35 నుంచి 48 మంది విద్యార్థినిలు నాణ్యత లేని భోజనం తిని వాంతులు విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆ క్రమంలో అప్పటికప్పుడు అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స నిమిత్తం అందించారు. అంతర్గతంగా వివరాలు సేకరించడంలో ముమ్మాటికి ప్రిన్సిపల్ స్వయంప్రభ నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణమని సమాచారం. విద్యార్థినిల సంక్షేమం చూడాల్సిన ప్రిన్సిపల్ ఇష్టారాజ్యంగా కాకుండా, నాణ్యత లేని భోజనం పెట్టడం పట్ల విద్యార్థినిల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ఇదంతా బాగానే ఉన్నా విద్యార్థుల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల బాధ్యులపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థినిలకు కాలం చెల్లిన గుడ్లతో విద్యార్థులకు వడ్డించినట్లు నివేదికలో వెల్లడైంది. ఇంత జరిగిన సంబంధిత జిల్లా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.సంఘటన జరిగిన రోజు జిల్లా వైద్యాధికారి విద్యాధికారి వచ్చి ఇలా వచ్చి అలా వెళ్లారే తప్ప ప్రిన్సిపల్ పై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి సర్దార్ డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటనపై కస్తూర్బా ప్రిన్సిపాల్ స్వయంప్రభను జిల్లా అధికారులు పిలిపించుకొని ఆరా తీసినట్లు సమాచారం.ఘటనపై జిల్లా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే..




# నేటి నుండే ఇంటర్ పరీక్షలు ప్రారంభం

వెల్దుర్తి ఫిబ్రవరి 24 జనం సాక్షి
వెల్దుర్తి లోని శ్రీ రాఘవరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం నుండి ప్రారంభం కానున్నాయి విద్యార్థులు సమయపాలన పాటించి ఉదయం ఎనిమిదిన్నర గంటలకు సెంటర్ వద్దకు రావాలని 9 గంటలకు పరీక్ష కేంద్రాలకు పరీక్షలు ఉంటాయని ప్రిన్సిపల్ బి శ్రీనివాసులు తెలిపారు పరీక్ష కేంద్ర ప్రాంగణమంతా 144 సెక్షన్ ఉంటుందని ఆయన తెలిపారు

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేసిన ముప్పిరెడ్డిపల్లి సర్పంచ్,పాలకవర్గం



తూప్రాన్ ఫిబ్రవరి 24 (జనం సాక్షి): గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి సర్పంచి పాలకవర్గ సభ్యులు తోడుగా నిలిచి ఆర్థిక సాయం అందించారు. మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చెంది బాలా గౌడ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందిలో ఉన్నాడు.ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచి రాజా నరసింహ ఉప సర్పంచి రామ్ రెడ్డి పాలకవర్గ సభ్యులు కలసి తక్షణ సహాయం కింద 10.వేల ఆర్థిక సహాయం అందించారు.మెరుగయిన వైద్యం కోసం ప్రభుతం దృష్టికి తీసుకెళ్లి తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు.

# న్యాల్ కల్‌లో ఉత్సాహంగా.."స్వస్థత పండుగలు"..!



న్యాల్ కల్, ఫిబ్రవరి 24, (జనం సాక్షి) : క్రైస్తవుల ఆరాధ్య దైవం జీసస్ ను స్మరిస్తూ.. స్వస్థత పండుగలను ఉత్సాహంగా, ఉల్లాసంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ నెల 22న, ఎంయుఎం మినిస్ట్రీస్, ఎం.అనిల్ కుమార్ గార్ల ఆధ్వర్యంలో ప్రారంభమైన "శక్తిగల సువార్త స్వస్థత పండుగలు" రాత్రి 7గంటల నుండి11గంటల వరకు రెండు రోజుల పాటు పండగ వాతావరణంలో సంబురంగా జరుపుకున్నారు. సోమవారం రాత్రి జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రపంచ ప్రఖ్యాత ప్రవచకుడు రెవ.గెరాల్డ్ జెర్రీ రాస్ క్రైస్తవ భక్తులకు ప్రపంచానికి జీసస్ చూపిన మార్గాన్ని మార్గదర్శనం చేశారు. గ్రామానికి చెందిన క్రైస్తవ భక్తులతో పాటు సమీపంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఏసు క్రీస్తును స్మరిస్తూ ఆధ్యాత్మిక గేయాలు, కీర్తనలతో పలువురు మహిళలు, యువతీ-యువకులు, చిన్నారులు ఆడి పాడారు. "స్వస్థత పండుగలు" కార్యక్రమంలో ఆలపించిన కీర్తనలు, పాటలు, సంగీతం ఎంతగానో ఆకట్టుకుంది. పాస్టర్లు ప్రసాద్, వినయ్, సామిల్, కోర్నేల్, తదితరులు పాల్గొని మార్గదర్శనం చేశారు. కార్యక్రమానికి స్థానిక ఉత్సవ నిర్వాహకులు, యువతీ యువకులు, మహిళలు, చిన్నారులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## ఉచిత క్యాన్సర్ శిబిరానికి అన్యుహ స్పందన

**హైదరాబాద్ ఏఐజి ఆస్పత్రి సౌజన్యంతో పరీక్షలు**

**శిబిరానికి ప్రారంభించిన సర్పంచ్ సౌందర్య నరేందర్ గౌడ్**

మునిపల్లి, ఏప్రిల్ 24 ( జనం సాక్షి)

సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన మునిపల్లి లో హైదరాబాద్ ఏఐజి ఆస్పత్రి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత రొమ్ము క్యాన్సర్ శిబిరానికి అన్యుహ స్పందన లభించింది. స్థానిక సర్పంచ్ సౌందర్య నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు మునిపల్లి లో ప్రారంభమైన వైద్య శిబిరం సాయంత్రం వరకు కొనసాగింది. పరీక్షల నిమిత్తం సుమారు 70 మంది మహిళలు హాజరైనారు. ఏఐజి ఆసుపత్రి డాక్టర్ల బృందం వారికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రాజు పటేల్ , మునిపల్లి మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వీరు యాదవ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, గ్రామ ఉప సర్పంచ్ ఇందూరి పాండు, వార్డ్ మెంబర్స్ సలవంద్రి రామదాస్ , కుమార్ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## అరెస్ట్ అప్రజాస్వామికం : భాజపా



పాపన్నపేట, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అరెస్టును నిరసిస్తూ పాపన్నపేటలో పార్టీ నాయకులు మండిపడ్డారు. తహశీల్దార్ సతీష్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. జిల్లా నాయకులు ఆకుల సుధాకర్ మాట్లాడుతూ.. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని విమర్శించారు. మల్లెం నారాయణ, లక్ష్మణ రావు,చంద్రన్న,గౌస్,భాగేష్ తదితరులు ఉన్నారు.

## రోజుల తరబడి రోడ్డుపై వాహనాలను నిలిపివేస్తే చర్యలు తప్పవు

**హద్నూర్ ఎస్సై సుజిత్ హెచ్చరిక**

న్యాల్ కల్, ఫిబ్రవరి 24, (జనం సాక్షి) : అధిక సంఖ్యలో ప్రయాణికులు, వాహన చోదకులు ప్రయాణం సాగించే ప్రధాన రోడ్లపై రోజుల తరబడి వాహనాలను రోడ్లపై నిలిపి వేస్తే అట్టి వాహనాలపై చర్యలు తప్పవని హద్నూర్ ఎస్సై సుజిత్ హెచ్చరించారు. మండలంలోని అల్లాదుర్గం - మెటల్ కుంట రోడ్డు, హద్నూర్ గ్రామ శివారు పరిధిలో రోడ్డు మధ్యలో ఓ భారీ (లారీ) వాహనాన్ని మూడు రోజులుగా నిలిపివేశారు. వాహన యజమాని రోడ్డుపై ఉన్న లారీని ప్రమాదాలు జరక్కుండా సమీపంలోనే సురక్షిత దేశంలో నిర్వహించకుండా రోడ్డుపైనే నిలిచి వేయడంతో స్థానిక ఎస్సై రూ:1000 జరిమానా విధించారు. తక్షణమే రోడ్డుపై నిలిచి ఉన్న లారీని సురక్షిత ప్రదేశానికి తరలించాలని, లేనియెడల వాహనాన్ని స్వాధీనం చేసుకొని, కేసులు తప్పవని ఎస్సై హెచ్చరించారు.



# పకడ్బందీగా ఇంటర్, టెన్త్ పరీక్షలు



**ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలు పటిష్టమైన ఏర్పాట్లు**

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

సంగారెడ్డి ప్రతినిధి , ఫిబ్రవరి 24 ( జనం సాక్షి)

జిల్లాలో నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలు, మార్చి 14 నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. పరీక్షల నిర్వహణపై మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లాలో పరీక్షల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను సీఎస్‌కు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పాండు, డీఈవో వెంకటేశ్వర్లు, డిఐఈఓ గోవింద్ రామ్, డిటిఓ కవిత, జడ్పీ సీఈవో, డిపిఓ జానకి రెడ్డి, డిఎంఎల్‌హెచ్‌ఓ వసంత్ రావు, ఆర్టీసీ, పోస్టల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

**పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్త్**

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**

**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24 (జనం సాక్షి):**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద




శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎకట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ప్రశ్నాపత్రాల రవాణాకు ప్రత్యేక ఎస్కార్ట్ ఏర్పాటు చేశామని, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసి, ఎలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు**

**చీఫ్ సూపర్డెంట్ శ్యామ్ రావు**



అల్లాదుర్గం ఫిబ్రవరి 24 (జనంసాక్షి ) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరగనున్నాయని ఎగ్జామ్స్ చీఫ్ సూపర్డెంట్ శ్యామ్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్విజిలేటర్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 347, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 233 మంది విద్యార్థులు వార్షిక



పరీక్షలకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు అన్ని పూర్తయినట్లు తెలిపారు. నిర్ణీత సమయంలో గా విద్యార్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిపార్ట్మెంటల్ అధికారి జారీన బేగం పాటు ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

## పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు

– గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 24 (జనం సాక్షి); పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ తెలిపారు. పదో తరగతి,ఇంటర్ పరీక్షల నిర్వహణపై మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,డీఈవో విజయలక్ష్మి,డిఐఈఓ హృదయ రాజు,డిటిఓ వెంకటేశ్వరరావు, డిపిఓ శ్రీకాంత్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డప్పూర్ దర్గాను దర్శించుకున్న ఉపాధి కూలీలు

న్యాల్ కల్, ఫిబ్రవరి 23, (జనం సాక్షి) : మండలంలోని డప్పూర్ పీర్ గైబ్ సాహెబ్ దర్గాను కులమతాలకతీతంగా జాతీయ ఉపాధి హామీ కూలీలు దర్శించుకున్నారు. సోమవారం గ్రామానికి చెందిన దాదాపు 80 మంది ఉపాధి హామీ కూలీలు దర్గాను దర్శించుకుని ముక్కులు తీర్చుకున్నారు. ఒక రోజున వచ్చే కూలి డబ్బులు దాదాపు రూ:16000 వెచ్చించి దర్గాను దర్శించుకొని భక్తులకు మహా ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, ఉపాధి హామీ క్షేత్రస్థాయి అధికారి వన్నప్ప, కూలీలు బాబు, రాజు, సిద్రాం పాల్గొన్నారు.





# ఒకే ఇంటి నంబర్‌పై 60 ఓట్లు నమోదైన వాటిపై విచారణ జరిపించాలి

**బీఆర్ఎస్ యూత్ ఇంచార్జి శివగారి అంజయ్య**

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 24 : చేర్యాల మున్సిపాలిటీ 2వ సాధారణ ఎన్నికలు ఇటీవల జరుగగా చేర్యాల 12వ వార్డు కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన అభ్యర్థి ఇంటి నెంబర్ 18-94 పై మొత్తం సుమారుగా 60 ఓట్లు నమోదైన వాటిపై సమగ్ర విచారణ జరపాలని బీఆర్ఎస్ యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నమోదైన ఓట్లపై విచారణ జరిపించాలని కోరుతూ మంగళవారం చేర్యాల తహసీల్దార్ కె.దిలీప్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాసన సభ, పార్లమెంట్ ఎన్నికలు పోలింగ్ స్టేషన్ బూత్ నెంబర్ 42,43లో ఈ ఓట్లపై అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. గత శాసనసభ ఎన్నికలలో ఈ ఓట్లు నమోదు కాలేదన్నారు. మున్సిపాలిటీ ఎన్నికలలో ఈ ఇంటి నెంబర్ పై ఎక్కువ సంఖ్యలో ఓట్లు నమోదు కావడం వల్ల సుమారుగా 60 ఓట్లు అనుమానాలకు తావిస్తోందని ఆరోపించారు. ఆ ఇంటి నెంబర్ పై ఉన్న ఓటర్లు అదే ఇంటి నెంబర్ రేషన్ కార్డు, ఆధార్ కార్డులలో ఉన్న వివరాలు



సరిపోలుతున్నాయో లేదో చూసి నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరారు. ఓటర్లు తప్పుగా నమోదైతే కఠిన చర్యలు తీసుకొని అన్ని రద్దు చేయాలన్నారు. మున్సిపల్ ఎన్నికలలో 12 వార్డు నుంచి అదే ఇంటి నంబరులో నివసించే ఓటరు పోటీ చేయడం జరిగిందన్నారు. అట్టి వ్యక్తిపై ఇలాంటి ఓటర్ల నమోదు చేసినందుకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ మంచాల కొండయ్య,12వ వార్డు అధ్యక్షుడు రాచకొండ శ్రీనివాస్, సూరంపల్లి ఉపేందర్,ఊట్కూరి అమర్, పరశు రాములు, శ్రీశైలం, బుడిగె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.